నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 28-09-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 152 రూ॥ 6.00






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

# జమిలి సాధ్యమే!నా!?

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

## -బీజేపీ కల నెరవేరేనా! -బీజేపీ రాజకీయ వ్యూహం ఫలించేనా!

- ఇతర రాజకీయ పార్టీలు కనుమరుగు జరుగునా!
- కేంద్రం ఆధిపత్యం కోసం ఆరాటమా?
- రాష్ట్రాల హక్కులను కాలరాయడమా?
- సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కాదా!
- పదేళ్లుగా ఎందుకు చేయలేదు!
- బలహీనపడుతున్న దశలో బీజేపి ఎందుకు ముందుకు తీసుకొస్తున్నట్లు!


పూర్తి వార్త 8వ పేజీలో

www.warangaldccb.in E-mail: ceo_wgl@wgldccb.org స్థాపితం : 1917 ఫోన్: 0870-2577189 టోల్ ఫ్రీ నెం: 18004255432

DCC BANK
Warangal Dist. Co-Op. Central Bank
Subedari, HANAMKONDA - 506 001.
GSTIN : 36AABTT3137G1ZK


WDCCB
(RBI Licenced)
(రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామిక బ్యాంకు)

డిసిసి బ్యాంక్
వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్
సుబేదారి, హన్మకొండ - 506 001.



శ్రీ మార్నేని రవీందర్ రావు గారు
DCCB చైర్మన్,
వరంగల్ ఉమ్మడి జిల్లా

దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు



శ్రీ వజీర్ సుల్తాన్ గారు
CEO, DCB Bank



శ్రీ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి గారు
DCCB వైస్ చైర్మన్,
వరంగల్ ఉమ్మడి జిల్లా

తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకం

365 రోజులకు
రేపటి భవిష్యత్తుకు నేడే పొదుపు చేయండి
అత్యధిక వడ్డీ 8.10%

బంగారు ఆభరణాలపై రుణ సదుపాయం
అత్యధికంగా గ్రాముకు 5,200/- ఇవ్వబడును
వడ్డీ రేటు 10.60%

లాకర్ సదుపాయం కలదు
డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఇచ్చు బ్యాంకు



పాలకవర్గ కృషితో 2000 కోట్ల టర్నోవర్ చేరువలో ఉందని తెలుపుతకు మరియు నాబార్డ్ వారు బ్యాంక్‌ని "B" గ్రేడ్ నుండి "A" గ్రేడ్ అప్‌గ్రేడ్ చేసిందని తెలపుటకు సంతోషిస్తున్నాము. మా బ్యాంకులో గల ప్రత్యేక ఋణాలు

- **వ్యవసాయ అనుబంధ ఋణములు :** అతితక్కువ వడ్డీతో వ్యవసాయ భూమి తనఖాపై పాడి గేదెలు, గొర్రెలు, చేపల పెంపకం, కోళ్ల పెంపకం, వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు వంటి యంత్రాలు, పండ్ల తోటలు మరియు ఇతర వ్యవసాయ అనుబంధ ఋణములు పొందు సదుపాయం.
- **SHG (Self Help Groups) :** గ్రామీణ ప్రాంత మహిళల ఆర్థిక చేయూత కొరకు అతితక్కువ వడ్డీతో గరిష్ఠంగా రూ. 20.00 లక్షల వరకు ఋణ సదుపాయం.
- **వ్యక్తిగత ఋణములు :** ప్రభుత్వ ఉద్యోగులకు అత్యధికంగా రూ. 5.00 లక్షల వరకు ఋణ సదుపాయం.
- **వాహన ఋణములు :** అత్యధికంగా రూ. 30 లక్షల వరకు ఋణ సదుపాయం.
- **గృహ ఋణములు :** సామాన్యుడి సొంతింటి కల సాకారానికి అర్హత ననుసరించి గ్రామాలలో 30 లక్షలు, మండలాల్లో 50 లక్షలు, పట్టణాలలో 70 లక్షల వరకు ఋణం పొందు సౌకర్యం.
- **విద్య ఋణములు :** ఉన్నత విద్య అభ్యసించుటకై స్వదేశంలో రూ. 10.00 లక్షల వరకు, విదేశాలలో రూ. 30.00 లక్షల వరకు గరిష్ఠ ఋణ సదుపాయం.
- **బిజినెస్ / క్యాష్ క్రెడిట్ ఋణములు :** వ్యాపారుల అభివృద్ధి కొరకు మున్సిపాలిటీ ప్రాంతములో గరిష్ఠంగా రూ. 30 లక్షలు మరియు మండల ప్రాంతములో గరిష్ఠంగా రూ. 20 లక్షల వరకు ఋణ సదుపాయం.

ఇతర అన్ని బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీ

| కాల వ్యవధి | వడ్డీ (%) | సీనియర్ సిటిజన్ |
|---|---|---|
| సేవింగ్స్ ఖాతా | 3.00% | 3.00% |
| 7 రోజుల నుండి 90 రోజుల వరకు | 5.50% | 6.00% |
| 91 రోజుల నుండి 180 రోజుల వరకు | 5.70% | 6.20% |
| 181 రోజుల నుండి 1 సంవత్సరము లోబడి | 6.00% | 6.50% |
| 1 సంవత్సరము నుండి 3 సంవత్సరముల వరకు | 7.25% | 7.75% |
| 3 సంవత్సరముల పైబడి 10 సంవత్సరముల వరకు | 7.00% | 7.50% |

సీనియర్ సిటిజన్స్‌కి 0.50% వడ్డీ అధికంగా ఇవ్వబడును.




# నేటిధాత్రి

నిష్పక్షపాత వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY ®

శనివారం 28-09-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 152 రూ॥ 6.00





## సీఎం సహాయనిధికి రిలయన్స్ 20 కోట్ల విరాళం

### సీఎం రేవంత్‌ను కలిసి అందచేసిన కంపెనీ ప్రతినిధులు

హైదరాబాద్, నేటిధాత్రి :
వరద బాధితుల సహాయార్థం విరాళాలు అందుతున్నాయి. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళాన్ని

5 లో



## ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

- కేసీఆర్ ఉండంగా ఫార్మర్ ఫస్టు..
- దసరా పండుగ వస్తున్నా ఇంకా రైతుబంధు పడలేదు..
- రైతులను అప్పుల పాలు చేస్తున్న రేవంత్ రెడ్డి..
- కేసీఆర్ వచ్చినంకనే రైతుల భూముల విలువలు పెరిగినాయి..
- రేవంత్ రెడ్డికి కూలగొట్టుడు తప్ప కట్టుడు తెలవదు..
- హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

సిద్దిపేట, నేటిధాత్రి :
ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ సర్కార్‌కు హరీశ్‌రావు డెడ్‌లైన్ విధించారు. దసరా లోపు రైతులందరికీ రుణమాఫీ చేయాలి.. లేదంటే రైతులందరితో కలిసి సచివాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరులో రైతులు నిర్వహించిన ధర్నాలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.

ఏదో సామెత అన్నట్టు పాలేవో నీళ్ళేవో తేలాలంటే కొద్దిగా టైం పడుతదని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులు ఏ విధంగా ఉండే.. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఎలా ఉంది అనేది అందరికీ అర్థమైందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు రైతుల పరిస్థితి ఎలా ఉండే. రైతులకు ఎరువు బస్తా కావాలంటే పొద్దున ఐదు గంటలకు చెప్పులు లైన్లో పెడితే ఒక్క ఎరువు బస్తా దొరికేది. రైతులను ఎరువు బస్తాల కోసం లైన్ల నిలబెట్టింది కాంగ్రెస్. కానీ కేసీఆర్ ప్రతి ఊరికి ఎరువులను లారీల్లో పంపి రైతులకు అందించారు. కేసీఆర్ రాకముందు

5 లో



## నేడు నగరానికి రాష్ట్రపతి

### పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

ఢిల్లీ, నేటిధాత్రి :
నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. ఈ నేపథ్యంలో నిన్న బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్

5 లో

## ప్రజా పోరాట యోధుడు మన కొండా లక్ష్మణ్ బాపూజీ



హైదరాబాద్, నేటిధాత్రి :
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ప్రజా పోరాట యోధుడు మన కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. 1969లో ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమంలో తన

5 లో



## దసరా తరువాత ఏపీకి కుంకి ఏనుగులు

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి, నేటిధాత్రి :
ఆంధ్రప్రదేశ్‌లో ఏనుగుల బీభత్సవాన్ని అరికట్టేందుకు దసరా తరువాత 8 కుంకి ఏనుగులు పంపేందుకు కర్ణాటక అంగీకరించిందని ఏపీ డిప్యూటీ

5 లో



## మంత్రి పొంగులేటి నివాసాలపై ఇడి దాడులు

- పలుచోట్ల ఏక కాలంలో దాడులు
- ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందాలతో సోదాలు

హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేపట్టారు.

5 లో

## నార్సింగ్ లో మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం

### సందడి చేసిన సినీనటి సంయుక్త మీనన్..

5 లో









## మంత్రి కొండా సురేఖకు నిరసన సెగ

### కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో రచ్చ రచ్చ..



సిద్దిపేట, నేటిధాత్రి :
అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులకు ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఎన్నికల్లో

5 లో

**రిపోర్టర్లు కావలెను**

గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో "స్టాఫ్ రిపోర్టర్లు"మరియు"మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు: 9908658888 8297779999

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం

# కిష్టగిరి బిజెపి సభ్యత్వ నమోదులో జ్యోతి రమణ



**వనపర్తి నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కిష్టగిరి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి నారాయణ దాసు జ్యోతి రమణ ఇల్లు ఇల్లు తిరిగి బిజెపి సభ్యత్వాలు చేయించారు చేయి ంచారు. ప్రధానమంత్రి నరేంద్ర మోది దేశంలో రైతులకు సంవత్సరంలో మూడుసార్లు 2 వేలు రైతుబంధు అదేవిధంగా ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం కింద ఎరువులు సబ్సిడీ ఇస్తున్నా రని ప్రజల కు వివరించారు

# వడ్డెరుల సమస్యలు తీర్చండి

➤కొల్చారం మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు జరుపటి రాజు



**కొల్చారం, ( మెదక్ ), నేటిధాత్రి:** వడ్డెరుల సమస్యలు తీర్చాలని కొల్చారం మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు జరుపటి రాజు, తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎత్తిరి మారయ్యతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరుపటి జైపాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు మారయ్య మాట్లాడుతూ కొల్చారంలో ఫారెస్ట్ అధికారులు వడ్డరులను రాళ్లు కొట్టకుండా అడ్డుకుంటున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. కాగా గ్రామంలోని వడ్డరులు స్థానిక తిరుమలయ్య గుట్ట ప్రాంతంలో తరాలుగా రాయి కొట్టి జీవనం సాగిస్తున్నారన్నారు. ఇటీవల నూతనంగా వచ్చిన బీట్ ఆఫీసర్ వారిని రాళ్లు కొట్టనీయడం లేదని, దీంతో వారి ఉపాధి దెబ్బతింటుందని, వారి కుటుంబాలు రోడ్డున పడతాయి అన్నారు. వడ్డరులకు రాళ్లు కొట్టడం తప్ప మరో పని రాదన్నారు. ఈ విషయమై తాము తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ ను కలువగా సానుకూలంగా స్పందించి, ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్కు లేఖ రాశారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎత్తరి మారయ్య, కొల్చారం మండల అధ్యక్షుడు జరుపటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి



▶▶శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి నేటిధాత్రి:**
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజికి గొప్ప చరిత్ర ఉందని నిస్వార్ధపరుడు నిజాయితీపరుడని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వివిధ కుల సంగాల నాయకులతో కలిసి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1952లో తొలిసారిగా శాసనసభ్యులుగా ఎన్నికై సుమారు ఐదు సార్లు శాసనసభ్యులుగా, మంత్రిగా ఉండి తెలంగాణ ప్రజల మనోభాలకు అనుగుణంగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని 1969లో మంత్రి పదవిని తృణపాయంగా వదిలేసిన నిబద్దత కలిగిన రాజకీయ వేత్త అని తెలంగాణ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం పదవులు అవసరం లేదని మంత్రి పదవిని కూడా లెక్కచేయకుండా నిస్వార్ధంగా రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు కృషి చేసిన గొప్ప మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజి అని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సిద్ధాంతాల కొరకు మనందరం కృషి చేయాలని అన్నారు. ఆ మహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజిని ఆదర్శంగా తీసుకుని ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో సైంటిస్టులు, కలెక్టర్లు, ఎస్పీలు ఉపాధ్యాయులు, సాఫ్ట్ వేర్ ఇంజనీరులు, ప్రజాసేవకులుగాను, లాయర్లు కావాలని ఆకాంక్షించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఏ పట్టుదలతో పోరాడారో ఆయన ఆశయాలు సాధనకు పట్టుదలతో మీ తల్లిదండ్రులు మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయక కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలు నాకు శాసనసభ్యునిగా అవకాశం ఇచ్చారని, ఈ నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష మేరకు రానున్న సంవత్సరాలలో నిరంతరాయంగా పనిచేసి నియోజకవర్గ నియోజకవర్గ ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పేదవాని కష్టాలను పరిష్కరిం చేందుకు మీ సేవకునిగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. అవినీతికి, అక్రమాలకు, గుండాయిజానికి తావు లేకుండా నియోజకవర్గ ప్రజలను కాపాడే విధంగా మీరు ఇచ్చిన గౌరవాన్ని పెంచుకునే విధంగా కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకొని విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని ప్రజల సహకారంతో అభివృద్ధిని ముందుకు నడిపిస్తానని తెలిపారు. మహనీయుని వర్ధంతిని ఇంత ఘనంగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రితో మాట్లాడి కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆదర్శప్రాయుడని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో ఆయన పాత్ర చాలా కీలకమని, స్వయంపాలన కోసం చేసిన ఆయన చేసిన పోరాటాలు చారిత్రాత్మక మైనవని కొనియాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుని ఆశయాలు తరతరాలకు ఆదర్శమని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శైలజ, డిపిఆర్వో శ్రీనివాస్, అన్నిశాఖల జిల్లా అధికారులు, పిసిసి మెంబర్ చల్లూరి మధు అప్పం కిషన్ క్యాథరాజు సాంబమూర్తి ముంజల రవీందర్ చిరుప అనిల్ వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల తుఫాను వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి:**
అకాల తుఫాను వర్షాల కారణంగా చండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రత్తి పంట, ఇతర పంటలు వేసుకున్న రైతులు నష్టపోయారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రి పోతుల ధనంజయ గౌడ్ అన్నారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో రైతులు వేసుకున్న ప్రత్తి పంటను సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాల వలన తెల్ల బంగారం ఎర్ర బారిందని ఆయన అన్నారు. చండూరు మండలంలోని వివిధ గ్రామాల్లో పత్తి పంట మరియు వివిధ పంటలు వేల ఎకరాల్లో నష్టపోయారని మా దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు.మండల పరిధిలోనిఏ గ్రామాల లోఏ పంట నష్టపోయిందోవ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు జాయింట్ గా కలిసి పంటల వారిగా సర్వే చేసి, ఏ పంట ఎంత నష్టపోయారో ప్రభుత్వానికి అందజేసి, నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వ్యవసాయానికి పెరుగుతున్న రేట్లకు అనుగుణంగావిత్తనాలు,ఎరువులు, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిన రిత్యా ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి, రైతాంగానికి ఆదుకోవాలనిఆయన అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షలు రుణమాఫీ చేయాలని, రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో రైతులందరినీ కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఎం నేర్మ ట గ్రామ శాఖ కార్యదర్శి బల్లం స్వామి, రైతు సంఘం నాయకులుకొత్తపల్లి నరసింహ,గ్రామ రైతులుకొంపెల్లి ఉషయ్య, మాధగోని హనుమంతు, బుర్కల అంజయ్య, ఈరగట్ల యాదయ్య, నారాపాక లింగాలు, ఈరటి వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో హెచ్ఐవి

♦ఎయిడ్స్ పైన అవగాహన సదస్సు



**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు శుక్రవారం పద్మ భవాని సొసైటీ కరీంనగర్ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఐ ఈసీ కంపెనీయన్ ప్రోగ్రాంలో భాగంగా సుఖ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ, వాటి నివారణ మార్గాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పద్మ భవాని సొసైటీ ప్రతినిధి సంజీవ్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కొండా లక్ష్మన్ బాపూజీ కి ఘనంగా నివాళులు

▶▶జోగులాంబ జోన్-7 డి ఐ జి శ్రీ ఎల్ ఎస్ చౌహాన్ ఐపీఎస్.




**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
జోగులాంబ జోన్-7 ఆఫీస్ మహబూబ్ నగర్ జిల్లా నందు కొండా లక్ష్మన్ బాపూజీ చిత్రం పటానికి పుల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన జోగులాంబ జోన్-7 డి ఐ జి శ్రీ ఎల్ ఎస్ చౌహాన్ ఐపీఎస్. ఈ సందర్భగా డి ఐ జి మాట్లాడుతూ... కొండా లక్ష్మాన్ బాపూజీ జయంతి వేడుకలు ప్రతి ఏడాది సెప్టెంబర్ 27న ఘనంగా నిర్వహిస్తారు. 1915లో జన్మించిన కొండా లక్ష్మాన్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో ముఖ్య నేతగా నిలిచారు. ఆయన సమాజసేవకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, మరియు రాజకీయ నాయకుడు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్థాపన కోసం చేసిన కృషి అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. జయంతి సందర్భంగా సామాజిక సేవకులు, ఉద్యమకారులు ఆయన సేవలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. తెలంగాణలోని వివిధ ప్రదేశాల్లో సభలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించడం ద్వారా బాపూజీ సేవలు ప్రజలకు చేరువ చేస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి ఐపీఎస్, అదనపు ఎస్పీ రాములు, ఎఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ రమణా రెడ్డి, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం 48వ వార్షికోత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలి

▶▶రాష్ట్ర, జిల్లా నాయకులు మల్లయ్య,యుగేందర్



**మొగుళ్ళపల్లి నేటిధాత్రి:**
ఈనెల 29న ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ హన్మకొండ లో జరుగే అంబేద్కర్ యువజన సంఘం 48వ వార్షికోత్సవ సభ కు సంఘం నాయకులు దళిత బహుజనులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య , జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగేందర్ లు కోరారు. శుక్రవారం రోజున జయశంకర్ జిల్లా మొగుళ్ళ పెల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మంగళ పెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దళితులపై మహిళలపై జరుగుతున్న సంఘటనలు అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి అంబేద్కర్ సంఘాలను బలోపేతం చేయడం ఎంతో అవసరం ఉందన్నారు. గ్రామ, మండల, జిల్లా కమిటీలు పునః నిర్మాణం చేయాలని చెప్పారు. భారత రత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. లిఅంబేద్కర్ యువజన సంఘం 48వ వార్షికోత్సవ సభను ఈనెల 29న ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ హన్మకొండ లో జరుగుతున్న సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అద్యక్ష, కార్యదర్శులతో పాటు కార్యకర్తలు, మైనారిటీ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు బండారి రాజు,, మండల నాయకులు అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు రేణిగుంట్ల చందర్, అంబేద్కర్ యువజన సంఘం మొగుళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బండారి కుమార్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పేరుక తిరుపతి మొగిలి, బండారి బిక్షపతి, రేణికుంట్ల పోచయ్య, వంతడుపుల చందర్, మేకల సారయ్య,


# జాతీయ స్థాయి ఖోఖో జట్టు కి నిర్వాహకుడిగా శివకుమార్

▶▶పాత ఇస్సిపేట గ్రామవాసికి జాతీయస్థాయిలో అరుదైనా గౌరవం



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:**
మండలం లోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పాడుగుల సంపత్-రాజేశ్వరి లా కుమారుడు పాడుగుల శివకుమార్ సెప్టెంబర్ నెల 13నుంచి 15వరకు రాష్టస్తాయి ఖోఖో పోటీలకు నిర్వాహకుడిగా చేసి రాష్టం మొత్తం తనవైపు మల్లెల చేసాడు. ఆ పోటీలకు వచ్చిన రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, కార్యదర్శి, నాతి కృష్ణమూర్తి, %శ్రీ% హైదరాబాద్ జిల్లా ఖోఖో సంఘం, పులి కిషోర్, పోషప్ప తన ప్రతిభ గుర్తించి జాతీయ స్థాయి ఖోఖో జట్టుకి నిర్వాహకుడిగా ఎంపిక చేసారు ఈ నెల 28నుండి అక్టోబర్ 2వరకు జూర?ండ్ రాష్టంలోని సిందేఘా జిల్లాలో జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు తెలంగాణ జట్టు కి నిర్వాహకుడిగా ఎంపిక చేసారు. ఈ విధంగా శివకుమార్ మాట్లాడుతూ.. తన కి సహకరించిన తాను పనిచేసే పాఠశాల యాజమాన్యానికి, తల్లితండ్రులకి ఖోఖో సంఘానికి కృతజ్ఞతలు తెలిపాడు.

# డీసీఓ కి వినతి పత్రం



**చేర్యాల, నేటిధాత్రి:**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చేర్యాల లో పనిచేస్తున్న రాములు, కిషన్ అనే వ్యక్తులను వారి బాధ్యతల నుండి తప్పించాలని కోరుతూ, సిద్దిపేట జిల్లా సహకార గారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో వీరు ఇష్టానుసా రంగా, రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ, నిర్లక్ష్యపు సమాధానమిస్తూ, కోపంతో విర్రవీగుతున్నారు. వీరిద్దరూ కలిసి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నకిలీ ట్రకు సీట్ సృష్టించి, ధాన్యం కొనుగోలు వ్యవహారంలో అవినీతికి పాల్పడిన ఉదాంతం అందరికీ తెలిసిందే, దాదాపు పది కోట్ల వరకు అవినీతి జరిగిందని చర్చంసనియంగా మారిన సందర్భం ఉంది. ఈ వ్యవహారంలో కొంతమంది పై కేసులు పెట్టిన దాఖలాలు ఉన్నాయి. ఈ ప్రాంత రైతులు వారి వల్ల చాలా నష్టపోతున్నారు. వీరిద్దరి పనితనం వల్ల నిర్లక్ష్యం కారణంగా, ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటూన్నారు. కావున తక్షణమే అవసరమైతే వారిపై నిఘ యంత్రంగా ఏర్పాటు చేసి ఉంచాలని, అదేవిధంగా రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కృషి చేస్తుంటే, ఇట్లాంటి అధికారుల పనితనం వల్ల రైతాంగం చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవకాశం ఉన్నందున, వీరిని విధుల నుండి తొలగించాలని కోరుతున్నారు..

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

♦దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి





**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం/ దేవరకద్ర మండలం గద్దె గూడెం గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమనికి దేవరకద్ర బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి.మాట్లాడుతూ, ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజార్టీ వచ్చే విధంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ నారాయణరెడ్డి, గ్రామ నాయకులు దామోదర్,అనిల్, మహేష్, రాము, మహేందర్, దేవేందర్, యువ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
మొగుళ్ళపల్లిమండలంలో ఇటీవల మరణించిన మొగుళ్ళపల్లి వాస్తవ్యులు కీ.శే దండు తిరుపతి,కీ.శే.శనిగరపు రాజయ్య,కీ.శే.ఎర్రం లక్ష్మయ్య మరియు బంగ్లపల్లి గ్రామ వాస్తవ్యులు అన్నబోయిన చంద్రయ్య గార్ల కుటుంబ సభ్యులను. అదే విధంగా పిడిసిల్ల గ్రామ వాస్తవ్యులు,మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ నాన్నమ్మ నైనకంటి రుక్కమ్మ మరణించగా వారి పార్థీవ దేహాన్నికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. వారి వెంట మండల పార్టీ అద్యక్షుడు బల్గురి తిరుపతి రావు,మాజీ జడ్పీటిసి జొరుక సదయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్,కో ఆప్షన్ సభ్యులు రహీమ్,మాజీ సర్పంచ్ అన్నారెడ్డి, రవికుమార్ బొల్లేని మాజీ డైరెక్టర్ ముడుపు రవి,గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రాజు చేలిక సురేష్, యాకూబ్, రామ్ రెడ్డి మరియు మండల నాయకులు బొయిని స్వామి,చెక్క శ్రీధర్, అన్నరెడ్డి, గుడిమల్ల రమేష్, శనిగరపు శ్రీనివాస్,కొరికీల తిరుపతి,రవీందర్ రావు,జగ్గారావు,సాంబయ్య కార్తీక్ శ్రీను రాజుతదితరులు పాల్గొన్నారు...



నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ



## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి




**నర్సంపేట, నేటిధాత్రి:** పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఏఐఎఫ్డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఆఫీసులో ఏవోకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో అందజేశారు. గురుకులాలకు,సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని అలాగే ప్రభుత్వ డిగ్రీ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు, సాయికుమార్, వరుణ్, అజయ్, రాకేష్, కిరణ్,మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- కొండా లక్ష్మణ్ ఆశయాలను కొనసాగించాలి మందమర్రి జీఎం జి దేవేందర్
- మంచిర్యాల జిల్లాకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి
- పద్మశాలి సంఘం అధ్యక్షులు వనం సత్యనారాయణ



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
తెలంగాణవాది, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను క్యాతనపల్లి మున్సిపాలిటీ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ పట్టణంలోని శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిథులుగా మందమర్రి సింగరేణి జీఎం జి దేవేందర్, సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ లు హాజరయ్యారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీఎం జి దేవేందర్ మాట్లాడుతూ..... ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలని, ఆయన చేసిన సేవలు మరువలేనివని తొలి, మలిదశ తెలంగాణ పోరాటంలో ఆయన పాల్గొన్నారు తెలిపారు. సమాజంలో చదువు ఒక్కటే అత్యున్నత స్థానాన్ని నిలబెడుతుందని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బాధ్యతగా ఉన్నత చదువులు చదివించేందుకు కృషి చేయాలని అన్నారు. అనంతరం పద్మశాలి సంఘం అధ్యక్షులు వనం సత్యనారాయణ మాట్లాడుతూ... ఆచార్య బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పాటుపడ్డారని, తెలంగాణ నినాదం ఎత్తుకున్న అందరికి అండగా నిలిచారని,96 సంవత్సరాల వయసులో కూడా ఎముకలు కొరికే చల్లని లెక్కచేయకుండా ఢిల్లీలోని జంతర్మంతర్ లో తెలంగాణ కోసం దీక్ష చేసిన మహనీయుడని కొనియాడారు. మంచిర్యాల జిల్లాకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని గతంలోనే కలెక్టర్ కు వినతి పత్రం అందించామని, ప్రభుత్వాన్ని సైతం విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో సైతం ప్రచురించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఆడేపు తిరుపతి, కోశాధికారి వేముల వెంకటేశం, స్టీరింగ్ కమిటీ సభ్యులు సారంగపాణి, జాయింట్ సెక్రటరీ రవి, ఉపాధ్యక్షులు సమ్మయ్య, వేముల అశోక్,సాంబారి వెంకటస్వామి, మేరుగు రాజేశం,రమేష్, హరి ప్రసాద్, రాజేష్ ఖన్నా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ బాపూజీ జయంతి

**పరకాల, నేటిధాత్రి:**
కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని బస్సు డిపో కూడలివద్ద ఆయన విగ్రహానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ గర్వించే గొప్పనేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని పరకాల శాసనసభ్యుల రేవూరి ప్రకాశ్ రెడ్డి కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను భావితరాలకు తెలిసే విధంగా పాఠ్యాంశంగా చేర్చాలని,మలిదశ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాతల్లో ఒకరని,ఆ మహనీయుని జీవితం రేపటి తరానికి ఆదర్శమని ఉద్యమకారుడిగా, ప్రజాస్వామికవాదిగా,పీడిత ప్రజల పక్షపాతిగా,నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా కొండా లక్ష్మణ్




బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు. ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్ గా,మంత్రిగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయడంతో పాటు నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు,కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

♦ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

**శాయంపేట, నేటిధాత్రి:**
తెలంగాణ తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో కొండా లక్ష్మణ్ బాపూ జీ చిత్రపటానికి మాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూతొలి, మలి దశ తెలంగాణ రాష్ట్ర పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్యపాత్ర పోషించారని అన్నారు. ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్, మంత్రిగా వివిధ హోదాలలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమానికి పరితపించారని గుర్తు చేశారు. ఆయన జీవితం యువతకు ఆదర్శమని, ఆయన పోరాటాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవా లని అన్నారు. ఈ కాంగ్రెస్



కార్యక్రమంలో మండల నాయకులు మారపెల్లి రవీందర్ చిందంరవి దుబాసి కృష్ణమూర్తి ప్రపంచ రెడ్డి రాజేందర్ బాసని మార్కండే య, రవి, కట్టయ్య వీరన్న, చంద్రమౌళి,వల్ప దాసు రాము తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**నర్సంపేట, నేటిధాత్రి:**
బడుగు బలహీనవర్గాల హక్కుల రక్షణ కోసం పోరాడిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర ఓం ప్రకాష్ అన్నారు. ఆ సంఘ కార్యాలయంలో బాపూజీ 109 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేతకులాల కోసం కాకుండా తెలంగాణ ప్రాంత ప్రజలహక్కుల కోసం మంత్రి పదవిని వదిలివేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈకార్యక్రమంలో సంఘ ప్రధానకార్యదర్శి కూచన శ్రీనివాసరావు ,కోశాధికారి శ్రీరాముల శంకరయ్య,ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య,కూచన



రవిందర్,పెండెం వెంకటేశ్వర్లు,గాజుల సాంబయ్య ,సలహాదారులు గడ్డం రాజేందర్, యువజనసంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాముల కోటేశ్వర్ , పర్శ శ్రీధర్, గాజుల రాము కోడూరి రవి, పెండెం శివానంద్, కందగట్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఉద్యోగ విరమణ అభినందన సన్మాన కార్యక్రమం

**నడికూడ, నేటిధాత్రి:**
ఎంపీ యు పి ఎస్ చౌటుపర్తి పాఠశాల లో శ్రీమతి పులి అరుణ ఎస్ ఎ (హిందీ), కాటూరి వెంకటేశ్వర్లు ఎస్ ఎ (తెలుగు) ఉద్యోగ విరమణ అభినందన సన్మాన కార్యక్రమం మరియు చౌటుపర్తి పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు అభినందన సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోడెం రాజేందర్ బాబు అధ్యక్షతన పాఠశాలలో ఏర్పాటు చేయనైనది. ముఖ్య అతిథులుగా పి ఆర్ టి యు టి ఎస్ హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి,హనుమకొండ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి,విశిష్ట అతిథులు నడికూడ మండల ఎంఈఓ కె.హనుమంతరావు పరకాల మండల ఎంఈఓ శ్రీమతి ఎస్.రమాదేవి హాజరైనారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ అన్ని వృత్తుల లో కన్నా ఉపాధ్యాయ వృత్తి అత్యుత్తమైనదని విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దరంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందని ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆ దేశంలోని విద్యా వ్యవస్థ బాగున్నప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందుతుందని అందుకోసం ఉపాధ్యాయులు నేషన్ బిల్డర్ గా పనిచేస్తారని



తెలిపారు,పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల సౌకర్యాలను జిల్లా శాఖ ముందుండి పని చేయిస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు శ్రీమతి పులి అరుణ,కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాకు ప్రమోషన్ రావడానికి కృషి చేసిన పి ఆర్ టి యు టి ఎస్ సంఘానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను,బదిలీ పైన వెళ్లిన ఉపాధ్యాయులను జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నడికూడ,పరకాల మండలాల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ వీడ్కోలు పొందిన ఉపాధ్యాయులు దొమ్మటి భద్రయ్య,ఫలిత శ్రీహరి,ఎన్.రఘోత్తం రెడ్డి,శ్రీమతి. ఝాన్సీ, కోటేశ్వర్,యం.రాజేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ మతి శోభా,హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బి.శంకర్, నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ ప్రధాన కార్యదర్శి కే. సతీష్,పరకాల మండల శాఖ ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాజకుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి గూడెం.రమ్య పాఠశాల ఉపాధ్యాయులు ఆర్. సదానందం ఎం.రామయ్య ఎన్.జగదీష్,అంగన్వాడి ఉపాధ్యాయులు శ్రీలత,శ్రీ జయ విజయలక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు,విద్యార్థులు, ఉపాధ్యాయులుతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పార్థీవ దేహానికి నివాళులర్పించిన దొమ్మటి

**నడికూడ, నేటిధాత్రి:**
మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన శనిగరం సమ్మక్క(56) ఆరోగ్య కారణాలతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి మృతిదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య వారి వెంట నడి కూడ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహల్ రావు, పరకాల కౌన్సిలర్ మడికొండ సంపత్, ఎస్టీ సెల్ పరకాల అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్,ఎస్సీ సెల్ నడికూడ మండల అధ్యక్షులు శనిగరం కాంగ్రెస్ నాయకులు పాడి ప్రతాపరెడ్డి, చాడ రవీందర్ రెడ్డి, సేవాదళ్ మాజీ అధ్యక్షులు బొచ్చు చందర్, మడికొండ




శ్రీనివాస్, దాసరపు ప్రేమ్ కుమార్, బొచ్చు భాస్కర్, బొచ్చు జితేందర్,మాజీ ఎంపీపీ రామ్మూర్తి,గ్రామ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**నడికూడ, నేటిధాత్రి:**
శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి తహసిల్దార్ జి.నాగరాజు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడైన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శం. వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయడంతో పాటు నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తపించారని పేర్కొన్నారు. తెలంగాణ సాధన పోరాటంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర ఎంతో కీలకం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో డిటి ఆర్. సత్యనారాయణ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లావుడియా హేమానాయక్, శంకర్ సీనియర్ అసిస్టెంట్, తిరుపతి ఎంపీఎస్ఓ సునీత, మండల్ సర్వేర్ లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ విజేందర్,మహేష్,ఈశ్వర విజయలక్ష్మి, రికార్డు అసిస్టెంట్ ఆరోగ్యం ప్రభాకర్,రాణి ధరణి ఆపరేటర్ శివ అటెండర్ వీరస్వామి,సంపత్ చైన్ మెన్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ బాపూజీ విగ్రహానికి నివాళులు అర్పించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మట



**పరకాల నేటిధాత్రి:**
పరకాల పట్టణంలో స్వాతంత్ర సమరయోధులు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా డిపో కూడలిలో వున్న విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరకాల కౌన్సిలర్స్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మన బాపూజీ

- కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్



**పరకాల నేటిధాత్రి:**
నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరంభీం జిల్లా,వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27నజన్మించాడని,స్వాతంత్ర్యోద్యమంలో,నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్న వ్యక్తి అని 1952లో ఆసిఫాబాదు నుంచి ఎన్నికై హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించాడు. తొలి,మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించిన మహానేత తొలినాళ్లలో సమైక్యవాది అయిన బాపూజీ, మొదట విశాలాంధ్రకు మద్దతు ప్రకటించినా ఆంధ్ర పాలకుల వివక్షను స్వయంగా ఎదుర్కొని తన అభిప్రాయాలను మార్చుకుని 1969 నాటి తెలంగాణ విముక్తి ఉద్యమానికి నాయకత్వం వహించారని 1996 నుంచి మొదలైన మలిదశ ఉద్యమానికి కూడా అండగా నిలిచారని, తెలంగాణ పీపుల్స్ పార్టీ' స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటుతూ వచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఆయన నివాసం జలదృశ్యంలోనే పురుడు పోసుకుందని తెలంగాణ నినాదం ఎత్తుకున్న వారందరికీ అండగా నిలిచారని అన్నారు. 96 సంవత్సరాల వయసులో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్లో తెలంగాణ కోసం దీక్ష చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మన బాపూజీ అని 14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ అన్నారు.

## జననీ సీడ్స్ సర్కార్ బిజీ పత్తి పంట క్షేత్ర ప్రదర్శన

**పరకాల, నేటిధాత్రి:**
రైతులు మేలైన విత్తనాలను ఎంచుకొని అధిక దిగుబడులు పొందాలని జనని సీడ్స్ జోనల్ మేనేజర్ పి ఎన్ కోటేశ్వరరావు పరకాల మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో ఎండి. రహీం అనే రైతు చేను లో జననీ సీడ్స్ వారి సర్కార్ బిజీ %××% ప్రతి విత్తనాన్ని రైతు క్షేత్ర ప్రదర్శన జరిగింది. ఈ యొక్క ప్రదర్శనకు వివిధ గ్రామాల నుంచి సుమారు 400 నుంచి 450 మంది రైతులకుపైగా పాల్గొన్నారు. సర్కార్ బిజి ప్రత్తి విత్తనాన్ని సందర్శించారు. సర్కార్ బిజి ఇంత వర్షాలు ఎక్కువ అయినప్పటికీ. సర్కారు విత్తనం చాలా బాగుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు,సర్కార్ నిటారుగా పెరిగి కాయ లావుగా ఉండి చెట్టుకు 80 నుంచి 90 కాయలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కంపెనీ




జోనల్ మేనేజర్ పిఎస్ కోటేశ్వరరావు పాల్గొని రైతులకు సర్కార్ బిజి ప్రత్తి విత్తనంపై అవగాహన కల్పించారు. బెట్ట పరిస్థితిలోనూ,పచ్చదోమ తెల్ల దోమ నుంచి తట్టుకుంటుందని ఆయన రైతులకు వివరించారు గింజ శాతం ఎక్కువ ఉండి ప్రత్తి బరువు ఉందని,ప్రత్తి తీయడానికి బాగా సులువు ఉంటుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వాస శంకర్ రావు,కంపెనీ ఏరియా మేనేజర్ గొడిశాల రంజిత్ కుమార్,కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా : చల్లా

**నడికూడ, నేటిధాత్రి:**
మండలంలోని సర్వాపుర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బిఆంఎస్ నాయకులు భోగి ఓదెలు, మోరె మల్లయ్య లను శుక్రవారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారివురి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీకోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ప్రజా పోరాట యోధుడు మన కొండా లక్ష్మణ్ బాపూజీ

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళు లర్పించారు. ప్రజా పోరాట యోధుడు మన కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. 1969లో ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు.. ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు సాగిన సుదీర్ఘ ఉద్యమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నో సేవలు అందించారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ సారథ్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆయన నివాసంలోనే పురుడు పోసుకుందన్నారు. రాష్ట్ర సాధన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ఆ మహనీయుడిని సమున్నతంగా గౌరవించిందని చెప్పారు. ట్యాంక్ బండ్ వద్ద వారి విగ్రహం ఏర్పాటు చేసింది, వారి పేరు హార్టికల్చరల్ యూనివర్సిటీకి పెట్టిందని గుర్తుచేశారు. తెలంగాణ పోరాటంలో, తొమ్మిదిన్నరేండ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన స్ఫూర్తి ఇమిడివుందన్నారు.

# దసరా తరువాత ఏపీకి కుంకి ఏనుగులు

**అమరావతి, నేటిధాత్రి :**
ఆంధ్రప్రదేశ్‌లో ఏనుగుల బీభత్సాన్ని అరికట్టేందుకు దసరా తరువాత 8 కుంకి ఏనుగులు పంపేందుకు కర్నాటక అంగీకరించిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. శుక్రవారం డిప్యూటీ సీఎం పవన్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ మధ్య ఎంఓయూ ఒప్పందం జరిగిందని వివరించారు. ఇటీవల కర్ణాటక వెళ్లి కుంకీ ఏనుగుల అంశంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్రమంత్రి, అటవీశాఖ అధికారులతో చర్చించామని తెలిపారు. దేశంలో ఎక్కడా జరుగని విధంగా అటవీశాఖపై ఇరు రాష్ట్రాలు ఒప్పందాలు చేసుకున్న దాఖలాలు లేవని వెల్లడించారు. ఆరు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఏపీ, కర్ణాటక, కేరళ, తమిళనాడు ఎలిఫెంట్ కారిడార్ ఏర్పాటుకు నిర్ణయించామని, మావటి, కావటీలకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి వారిలో సామర్థ్యాన్ని పెంపొందిస్తామన్నామని వివరించారు. ఏపీలో ఏనుగుల సంరక్షణ, వాటి ఆహారం తదితర అంశాలపై ఒప్పందం చేసుకున్నామన్నారు. ఏపీలోని శ్రీకాకుళం, మన్యం, చిత్తూరు జిల్లాలో అధికంగా ఏనుగులు దాడులు చేస్తూ మనుషుల ప్రాణనష్టం, పంట నష్టం జరుగుతుందని వెల్లడించారు. కుంకీ ఏనుగుల వల్ల ఏనుగుల దాడులను అరికట్టే అవకాశం ఉందని అన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌ను ఏపీ, కర్ణాటక సంయుక్తంగా అరికట్టేందుకు ఒప్పందం చేసుకున్నామని వివరించారు.

# మంత్రి పొంగులేటి నివాసాలపై ఇడి దాడులు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేపట్టారు. ఢిల్లీ నుంచి వచ్చిన అధికారుల బృందం ఏకకాలంలో 15 చోట్ల తనిఖీలు చేస్తోంది. గత ఎన్నికల సమయంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసాల్లో అధికారులు సోదాలు చేపట్టారు. జూబ్లీహిల్స్‌లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హిమాయత్ సాగర్‌లోని ఫామ్ హౌస్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమారుడు, బంధువుల ఇళ్లలో రైడ్స్ కొనసాగుతున్నాయి. పొంగులేటి శ్రీనివాస రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్ ఇన్ ఫ్రా కార్యాలయాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. కంపెనీ ఎండీ, డైరెక్టర్ల నివాసాలు, కార్యాలయాల్లో 15 బృందాలు తనిఖీలు చేపట్టింది. ఖమ్మంలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ఇంటిలో రైడ్స్ కొనసాగుతున్నాయి. ఢిల్లీ జోనల్ అధికారులు తనిఖీలు చేస్తున్నారని తెలుస్తోంది. నారాయణ పేట- కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రాఘవ కన్ స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. దీనికి సంబంధం లేదని తెలుస్తోంది. గత ఎన్నికలకు ముందు కూడా పొంగులేటి ఇళ్లు, కార్యాలయాలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జరుగుతున్న రైడ్స్ దానికి కొనసాగింపు అని తెలుస్తోంది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు హర్ష రెడ్డి చిన్నప్పట్నుంచే బిలియనీర్‌గా మారారు. రాఘవ కన్ స్ట్రక్షన్స్ వ్యవహారాలను ఆయనే పర్యవేక్షిస్తున్నారు. హర్ష రెడ్డి పేరుతో రూ.1300 కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఇది చర్చనీయాంశం అవుతుంది. ఆ క్రమంలో వరుసగా ఈడీ రైడ్స్ జరగడం చర్చకు దారితీస్తోంది.

# మంత్రి కొండా సురేఖకు నిరసన సెగ

**సిద్దిపేట, నేటిధాత్రి :**
అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులకు ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినిధులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖకు నిరసన సెగ తగిలింది. చెక్కుల పంపిణీ చేస్తున్న సమయంలో బీఆర్ఎస్ నాయకులు తులం బంగారం ఎప్పుడిస్తారు అనే ప్లకార్డులు ప్రదర్శించడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. బీఆర్ఎస్ కార్యకర్తల ప్లకార్డులను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు కుర్చీలు ప్రదర్శించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాల నాయకులను చెదరగొట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఇరువర్గాలకు మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.



# ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి




**సిద్దిపేట, నేటిధాత్రి :**
ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ సర్కార్‌కు హరీశ్‌రావు డెడ్‌లైన్ విధించారు. దసరా లోపు రైతులందరికీ రుణమాఫీ చేయాలి.. లేదంటే రైతులందరితో కలిసి సచివాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరులో రైతులు నిర్వహించిన ధర్నాలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.
ఏదో సామెత అన్నట్టు పాలేవో నీళ్ళేవో తేలాలంటే కొద్దిగా టైం పడుతదని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులు ఏ విధంగా ఉండే.. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఎలా ఉంది అనేది అందరికీ అర్థమైందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు రైతుల పరిస్థితి ఎలా ఉండే. రైతులకు ఎరువు బస్తా కావాలంటే పొద్దున ఐదు గంటలకు చెప్పులు లైన్లో పెడితే ఒక్క ఎరువు బస్తా దొరికేది. రైతులను ఎరువు బస్తాల కోసం లైన్ల నిలబెట్టింది కాంగ్రెస్. కానీ కేసీఆర్ ప్రతి ఊరికి ఎరువులను లారీల్లో పంపి రైతులకు అందించారు. కేసీఆర్ రాకముందు కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు. కేసీఆర్ వచ్చినంక 24 గంటల కరెంటు ఇచ్చిండు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలకుండా కడుపునిండా రైతులకు కరెంటు ఇచ్చిండు. కాంగ్రెస్ పాలనలో దొంగ రాత్రి కరెంట్ వచ్చేది. కేసీఆర్ 24 గంటలు కరెంట్ అందించాడు. మళ్ళీ కాంగ్రెస్ పాలనలో కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు. కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి ఏదో మీటింగ్‌లో అంటున్నారు కేసీఆర్ ఉన్నప్పుడు 24 గంటలు కరెంటు ఎట్లా వచ్చింది ఇప్పుడు ఎందుకు వస్తలేదని కరెంట్ అధికారులను ఆమె అడిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## కేసీఆర్ ఉండంగా ఫార్మరే ఫస్టు..

కేసీఆర్ ఉండంగా ఫార్మరే ఫస్టు. కరోనా వచ్చినప్పుడు 45 రోజులు లాక్‌డౌన్ ఉంటే గవర్నమెంట్‌కి రూపాయి ఆదాయం లేదు. అయినా కేసీఆర్ రేషన్ కార్డు మీద రూ. 1,500 రూపాయలు ఇచ్చిండు. బియ్యం పంపిండు.. అందర్నీ ఆదుకున్నాడు. కరోనా వచ్చినప్పుడు కూడా రైతులకు రైతుబంధు వేసిన ముఖ్యమంత్రి కేసీఆర్. గవర్నమెంట్‌కి ఆదాయం లేకపోయినా ఎమ్మెల్యేల, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు.. కానీ రైతులకు మాత్రం రైతుబంధు ఇచ్చిండు. అది కేసీఆర్‌కు రైతు మీదున్న ప్రేమ. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమైంది? కరోనా లేదు అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వడం లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## దసరా పండుగ వస్తున్నా ఇంకా రైతుబంధు పడలేదు..

కేసీఆర్ ఉండగా నాట్లు పడే వరకు రైతుల ఫోన్లలో టింగు టింగ్ అని రైతుబంధు పడేది. ఇప్పుడు నాట్లు అయి, కలుపై, పంటకు మందు కొట్టుడు కూడా అయిపోయింది. పంట కోతకు ఉన్నా, దసరా పండుగ దగ్గరకు వస్తున్నా ఇంకా రైతుబంధు పడలేదు. మాటలు మాత్రం కోటలు దాటుతాయి. అన్ని వంకర మాటలే కానీ రైతులకు మాత్రం రైతుబంధు వేస్తలేదు రేవంత్ రెడ్డి. రైతుబంధుకు కేసీఆర్ ఉండంగా ఎకరానికి రూ. 4,000 ఇచ్చిండు. మళ్లీ గెలిస్తే రూ. 5,000 ఇస్తానని ఇచ్చిండు. మళ్లీ గెలిస్తే రూ. 8,000 చేస్తా అన్నాడు గెలిస్తే చేస్తుండే. కాంగ్రెస్ గెలిచి రూ. 7,500 రైతుబంధు ఇస్తా అన్నారు. పోయిన యాసంగికి రూ. 5,000 ఇచ్చిండ్రు. ఈ పంటకు మొత్తానికి ఎగబెట్టారని హరీశ్‌రావు మండిపడ్డారు.

## రైతులను అప్పుల పాలు చేస్తున్న రేవంత్ రెడ్డి..

రైతులను అప్పుల పాలు చేస్తున్నడు రేవంత్ రెడ్డి. పంట పెట్టుబడి కోసం రైతులు అప్పులు చేసే పరిస్థితి ఏర్పడింది. అబద్ధాలు చెప్పి కుంటి సాకులు చెప్పి ఇప్పటిదాకా రైతులకు రైతుబంధు పైసలు ఇవ్వలేదు. రాష్ట్రంలో రైతులను ఆగం చేయడం కాదా? కేసీఆర్ ఒక్కసారి కాదు 11 సార్లు రైతుబంధు ఇచ్చిండు. ఊరు ఊరుకి కొనుగోలు కేంద్రాలు పెట్టి టైమ్‌కు వడ్లు కొనుడు అయినా, వడ్లను కొన్న పైసలు కూడా మూడు రోజులనే రైతులకు అందించిండు కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు.

## కేసీఆర్ వచ్చినంకనే రైతుల భూముల విలువలు పెరిగినాయి..

కేసీఆర్ వచ్చినంకనే రైతుల భూముల విలువలు పెరిగినాయి. కేసీఆర్ రాకముందు ఎకరం రూ. 5 లక్షలు కూడా పోకపోయేది. కేసీఆర్ వచ్చినంక 24 గంటలు కరెంటు ఇచ్చి చెరువులు మంచిగా చేసి రిజర్వాయర్లు కట్టి రెండు పంటలు నీళ్లు ఇచ్చి రైతు విలువ పెంచిండు. రైతు విలువతో పాటు రైతు భూమి విలువ కూడా పెరిగింది. కాంగ్రెస్ వచ్చింది రైతు విలువ తగ్గించింది. మిషన్ కాకతీయతో ప్రతి ఊర్లో చెరువులు మంచిగా చేసుకున్నాం. ఈరోజు ఏ ఊర్లో చూసినా చెరువులు నిండుకుండల్లా ఉన్నాయి. కట్టలు మంచిగా చేసినం. తూములు మంచిగా చేసినం. అలుగులు మంచిగా చేసినం. అందుకనే ఈరోజు ప్రతి ఊర్లో చెరువులు మంచిగున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# సీఎం సహాయనిధికి రిలయన్స్ 20 కోట్ల విరాళం



**హైదరాబాద్, నేటిధాత్రి :**
వరద బాధితుల సహాయార్థం విరాళాలు అందుతున్నాయి. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళాన్ని అందజేసింది. రూ. 20 కోట్ల చెక్కును సీఎంఆర్‌ఎఫ్‌కు అందజేశారు. శుక్రవారం ఉదయం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి ఎం ఎస్ ప్రసాద్, బోర్డు సభ్యులతో పాటు తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రిలయన్స్ గ్రూప్ మెంటార్ పి వి ఎల్ మాధవరావు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎంను కలిసి ఆయనకు రూ. 20 కోట్ల చెక్కును అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో వరద సంభవించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఖమ్మం జిల్లా పూర్తిగా నీట మునిగింది. అనేక మంది ఇళ్లను కోల్పోయారు. ఈ నేపథ్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు చిరంజీవి, బాలకృష్ణ, ఎన్టీఆర్, మహేశ్ బాబు, సాయిధరమ్‌తేజ్, విశ్వక్‌సేన్ సహా పలువురు విరాళాలు అందించారు.

# నార్సింగి లో మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
హైదరాబాదు నగరంలోని నార్సింగి లో మాంగళ్య షాపింగ్ మాల్ 21వ స్టోర్ ను సినీ నటి సంయుక్త మీనన్ శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి సంయుక్త మినన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో అతిపెద్ద షాపింగ్ మాల్ గా మాంగళ్య అవతరించిందని అన్నారు. ఈ స్టోర్ ను నార్సింగి లో తను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. పట్టు, ఫ్యాన్సీ,కంచి,ధర్మవరం, ఉప్పాడ పట్టు చీరలతో పాటు, అధునాతన కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. కిడ్స్, ఎత్నిక్ వెర్ మెన్స్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభకార్యములకు ధరించే ప్రత్యేక వస్త్ర ప్రపంచం మాంగళ్య షాపింగ్ మాల్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త మీనన్ షాపింగ్ మాల్ లోని పట్టు, ఫాన్సీ సెక్షన్లు ఎత్నిక్ వెర్ లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంతా కలియతిరిగి సందడి చేసారు. ఈ ప్రాంత వాసులు దసరా షాపింగ్ మాంగళ్య లో చేయాలని అన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు పి. ఎన్. మూర్తి, కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 12 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు 21 స్టోర్ లు ప్రారంభించాం అని అన్నారు. ఈ ఆదివారం రోజు హైదరాబాద్ నగరంలో మణికొండ లో ప్రారంభించబోతున్నాం, త్వరలో కర్ణాటక రాష్ట్రంలో కూడా మా స్టోర్లను విస్తరించబోతున్నాంఅని చెప్పారు. మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం మా సొంత మగ్గాలపై తయారు చేయడంతో వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసం ఫణి, కాసం సాయి కృష్ణ, కాసం ధీరజ్, డాక్టర్ కాసం ప్రీతం, తొడుపునూరి అరుణ్ కుమార్, కార్తీక్, విశాల్, వరుణ్ పాల్గొన్నారు. తొలుత అందాల తార సినీనటి సంయుక్త మీనన్ ను చూడడానికి ఉదయం నుండి అభిమానులు, పరిసర ప్రాంత యువతి, యువకులు బారులు తీరారు. యువతి యువకుల కేరింతలతో షాపింగ్ మాల్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. ముందుగా సంయుక్త మీనన్ అభిమానులను చూసి సందడి చేసింది.

# తిరుమలలో సంప్రదాయాలు పాటించాల్సిందే

- హైందవేతరులు డిక్లరేషన్ సమర్పించాల్సిందే
- గత ఐదేళ్లో కొండపై ఎన్నో పాప కార్యాలు నడిచాయి
- సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి

**తిరుపతి, నేటిధాత్రి :**
తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలంటే ఎవరైనా సంప్రదాయాలు పాటించాలని సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ అన్నారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ ఏనాడైనా ఆయన సతీమణిని శ్రీవారి దర్శనానికి తీసుకొచ్చారా? మన ఇంట్లో పూజ చేస్తేనే పక్కన భార్య ఉండేట్లు చూసుకుంటాం. హిందువుల మనోభావాలు, విశ్వాసాలను ఆయన ఏనాడూ గౌరవించలేదని అన్నారు. గతం గతః.. ఇప్పుడు డిక్లరేషన్ ఇవ్వడం ద్వారా ముందుకు సాగాలన్నారు. హిందుత్వానికి కష్టమొచ్చింది.. అందరం ఒక్కటై కాపాడు కోవాలి. తిరుమల క్షేత్ర ప్రాశస్త్యాన్ని వైకాపా ప్రభుత్వం ఎప్పుడూ కాపాడలేదు. గత ఐదేళ్లలో ఎన్నో పాపాలు జరిగాయి.. ప్రక్షాళన జరగాల్సిందే. ఏనాడైనా డిక్లరేషన్‌పై జగన్ సంతకం చేశారా? ఆలయాలు, పూజారులపై దాడులు జరిగినా ఏనాడూ స్పందించలేదు. ఐదేళ్లలో అనేక అఘాయిత్యాలు జరిగాయి. భయానక వాతావరణం సృష్టించారు. ఇలాంటి వాళ్లు తిరుమల క్షేత్రానికి వస్తున్నారంటే జాగ్రత్తగా ఉండాల్సిందే. సనాతన పరిరక్షణ బోర్డు ఏర్పాటు కావాలి. దీనికి రాజకీయ పక్షాలన్నీ సహకరించాలి. జగన్, వైకాపాపై మాకు వ్యక్తిగత ద్వేషం లేదు. ఆలయాల సంప్రదాయాలను గౌరవించకపోవడాన్ని తప్పు పడుతున్నాం. డిక్లరేషన్ ఇచ్చేందుకు అభ్యంతరమేంటని ప్రశ్నించారు. తిరుమల పర్యటనలో కోడికత్తి నాటకాలాడతారని అనుమానాలున్నాయి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నిస్తారనే అనుమానం కలుగుతోంది. గత ఐదేళ్లలో తిరుమలను వ్యాపార కేంద్రంగా మార్చారు. తమ కుటుంబ సభ్యులను పాలకమండలిలో నియమించుకుని అక్రమాలు చేశారు. తిరుమలను శాంతియాగం, ప్రోక్షణతో పవిత్రం చేశారు. జగన్ పర్యటనతో మళ్లీ అపవిత్రమవుతుంది. ఇక్కడికి వచ్చి మరింత క్షోభకు గురిచేయవద్ద అని శ్రీనివాసానంద సరస్వతి వ్యాఖ్యానించారు.
ఇకపోతే టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై స్వామిజీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్ డిక్లరేషన్ ఇవ్వకపోతే దర్శనానికి అనుమతి లేదని చెప్పే హక్కు లేదని భూమన చేసిన వ్యాఖ్య లను తప్పుబట్టారు. తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. డిక్లరేషన్ ఇవ్వకపోతే అలిపిరి వద్ద జగన్‌ను అడ్డుకుంటామని హెచ్చరించారు. తిరుపతిలో సేవ్ తిరుమల.. సేవ్ టీటీడీ సమావేశం శుక్రవారం నాడు జరిగింది. ఈ సందర్భంగా సనాతన ధర్మ పరిరక్షణ బోర్డుకు స్వామిజీలు డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో తిరుమల పవిత్రతను కాపాడలేదని విమర్శించారు. తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలంటే ఎవరైనా సంప్రదాయాలు పాటించాలని సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ అన్నారు. జగన్ ఏనాడైనా ఆయన సతీమణిని శ్రీవారి దర్శనానికి తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. మన ఇంట్లో పూజ చేస్తేనే పక్కన భార్య ఉండేట్లు చూసుకుంటామని అన్నారు. హిందువుల మనోభావాలు, విశ్వాసాలను జగన్ ఏనాడూ గౌరవించలేదని విమర్శించారు.

# ఉద్రిక్తంగా మూసీ ప్రక్షాళన

- సర్వేను అడ్డుకున్న నిర్వాసితులు
- పెట్రోల్ పోసుకుని యువకుడి ఆత్మహత్యాయత్నం
- ఏళ్లుగా ఇక్కడే స్థలాలు కొనుక్కుని ఉంటున్నామని వెల్లడి
- రజాఏందర నగర్ వద్ద రోడ్డెక్కి ధర్నాకు దిగడంతో ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
గ్రేటర్ హైదరాబాద్‌లో ఆపరేషన్ మూసీ ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది. మూసీ సుందరీకరణలో భాగంగా నదీ గర్భంతోపాటు పరివాహక ప్రాంతంలో కట్టుకున్న ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, ఇతర నిర్మాణాలను తొలగించి వారికి ప్రత్యామ్నాయం చూపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీంతో మహానగరంలో ఎక్కడ చూసినా మూసీ ప్రక్షాళన అంశం హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఏళ్ల తరబడి నివాసముంటున్న తమను నివాసాల నుంచి వెళ్లగొడుతుండడంతో
నిర్వాసితులు ఆందోళనకు గురవుతున్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా పరిపరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు సర్వేను వేగవంతం చేశారు. బఫర్ జోన్,మూసీ రివర్ బెడ్ పరిధిలోని ఆక్రమ నిర్మాణాలను గుర్తించి మార్కింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో చైతన్యపురి వినాయక్‌లో మూసీ సర్వేకు వచ్చిన అధికారులను స్థానికులు అడ్డగించారు. మా ఇండ్లు కూల్చొద్దు.మాకు అన్ని రకాల రిజిస్ట్రేషన్ ఉన్నాయి. కరెంట్, వాటర్ సప్లయ్ ఉన్నాయి.ఇప్పుడు ఎందుకు వచ్చారు అంటూ అధికారులను స్థానికులు, కార్పొరేటర్లు నిలదీశారు. ఓ యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు రాజేంద్రనగర్ తహసీల్దార్ సిబ్బందిని, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్ అధికారులను సర్వే వద్దు వెళ్లి పోండంటూ మహిళలు అడ్డుకున్నారు. లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో రింగ్ రోడ్డుకు అడ్డంగా కూర్చుని డిఫెన్స్ కాలనీ వాసులు నిరసనకు దిగారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయ్యింది. తమకు అన్యాయం చేస్తున్నారని స్థానికులు నినాదాలు చేశారు.
మూసీనది లోపల, బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు మొదటి విడతలో నదీ గర్భంలోపల కట్టుకున్న ఇళ్లు, నిర్మాణాలను తొలగించేందుకు రెవెన్యూ, మూసీ అధికారులు ముందుకుసాగుతున్నారు. గురువారం లంగర్‌హౌజ్‌లోని ఆశ్రంనగర్, గోల్కొండ, ఇబ్రహీంబాగ్, కిషన్‌బాగ్, శంకర్‌నగర్, మూసారాంబాగ్, చాదర్‌ఘాట్, చైతన్యపురి, తదితర ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ మేరకు నిర్వాసితుల నుంచి ఆధార్‌కార్డు, కరెంట్ బిల్లు, నల్లా బిల్లులను సేకరించారు. ఇదే సమయంలో ప్రతి ఇంటిగోడకు ఆర్‌బీ–ఎక్స్ అంటే రివర్‌బెడ్‌లో ఇల్లు ఉందని సూచిస్తూ ముద్రవేశారు. నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయిస్తామని భరోసా కల్పించాలని సూచించింది. కాగా, గతంలో చేపట్టిన సర్వే ప్రకారం.. మూసీ పరివాహకం 55 కిలోమీటర్ల పరిధిలో దాదాపు 12,184పైగా అక్రమ కట్టడాలున్నట్లు రెవెన్యూ, హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగ అధికారులు తేల్చారు. నదీగర్భంలో 1,595 నిర్మాణాలను గుర్తించారు. ఇందులో 288 భారీ నిర్మాణాలు ఉన్నట్లు తేల్చారు. అలాగే నది సరిహద్దు నుంచి రెండు వైపులా 50 మీటర్ల వరకు ఉన్న నిర్మాణాలను బఫర్‌జోన్ కింద గుర్తించారు. ఇందులో మొత్తం 7,851 అక్రమ నిర్మాణాలు, 1,032 భారీ నిర్మాణాలున్నట్లు గుర్తించారు. ఇదిలా ఉండగా, ఎఫ్‌టీఎల్ పరిధిలో 3,004 అక్రమ కట్టడాలున్నట్లు తేల్చారు. నదీగర్భంలో ఇళ్లు కట్టుకున్న వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తున్న మాదిరిగానే.. బఫర్‌జోన్‌లోని ప్రభుత్వ స్థలంలో ఉన్న నిర్వాసితులకు కూడా రెండు పడకల ఇంటిని ఇవ్వనున్నారు. బఫర్‌జోన్‌లోని ప్రైవేట్ స్థలాల్లో చేపట్టిన భారీ నిర్మాణాలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లకు మాత్రం 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారంతోపాటు ఇంటి వ్యయాన్ని చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ప్రధానంగా చెరువుల బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో కొనుగోలు చేసిన వారు హైరానా పడుతున్నారు. ఇదిలా ఉండగా, నదీ సరిహద్దు నుంచి రెండు వైపులా 50 మీటర్ల బఫర్‌జోన్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో ఇళ్లు, భారీ నిర్మాణాలు చేపట్టిన వారు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా రూ. లక్షలు, కోట్లు వెచ్చించి అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేసిన ఉద్యోగులు, ఇతరులు ఆందోళన చెందుతున్నారు. ఏ సమయంలో తమను ఇక్కడి నుంచి పంపిస్తారోనని టెన్షన్‌కు లోనవుతున్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా గండిపేట మండలంలో అధికారుల బృందం సర్వే చేపట్టింది. తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బృందం సభ్యులు బైరాగిగూడ, హైదర్షాకోట్ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో ఉన్న ఇళ్లను గుర్తించి వాటికి మార్కింగ్ చేశారు. అధికారులు నిర్వహిస్తున్న ఈ సర్వేకు పోలీస్ బందోబస్తును కూడా కల్పించారు.

# లడ్డూ కల్తీలో బాధ్యులు మూల్యం చెల్లించుకోవాల్సిందే

## ఎక్స్ వేదికగా నటి ఖుష్బూ పోస్ట్

చెన్నై, **నేటిధాత్రి :** దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోన్న లడ్డూ వివాదంపై నటి ఖుష్బూ స్పందించారు. ఎక్స్ వేదికగా ఆమె పోస్ట్ పెట్టారు. బాధ్యులు కచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సిందే నన్నారు. 'తిరుమల లడ్డూ గురించి చాలామంది మాట్లాడుకుంటున్నారు. హిందూ మతాన్ని లక్ష్యంగా చేసుకున్నప్పుడు మనల్ని సైలెంట్‌గా ఉండమంటే ఎలా? ఇతర మతాల విషయంలోనూ ఇలానే వ్యవహరిస్తారా? అలాంటి ఆలోచన చేయాలంటేనే చాలామందికి వెన్నులో వణుకు పుడుతుంది. లౌకికవాదం అంటే ప్రతీ మతాన్ని గౌరవించడం. అంతేగానీ పక్షపాతంతో వ్యవహరించొద్దు. నేను హిందూ మతంలో పుట్టకపోయినా.. ఈ మతానికి చెందిన వ్యక్తిని పెళ్లి చేసుకున్నాను. నాకు అన్ని మతాలు సమానమే. హిందూ మతాన్ని అవమానించొద్దు.. చులకనగా మాట్లాడొద్దు. దాన్ని అగౌరవపరిస్తే సహించొద్దు. తిరుమల లడ్డూలు కల్తీ చేయడమంటే కోట్లాది మంది ప్రజల మనోభావాలు, విశ్వాసాలు దెబ్బతీయడమే. బాధ్యులు కచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సిందే. వేంకటేశ్వరస్వామి చూస్తున్నాడు' అని ఖుష్బూ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఈ విషయంలో రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోస్టులు పెడుతున్నారు. ఈనేపథ్యంలో ఖుష్బూ కూడా తన అభిప్రాయాన్ని తెలియచేశారు.

# ప్రాథమిక పాఠశాల లో 350 చిత్రాల ప్రదర్శన

▶▶ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన చందుర్తి మండల విద్యాధికారి ఒరుగంటి వినయ్ కుమార్,అతిథిగా విచ్చేసిన స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బొగ్గారపు శంకర్



**చందుర్తి, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పరిధిలో మర్రిగడ్డ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పల్లె నుండి ప్రపంచం వరకు దర్శనీయ ప్రదేశాలు శీర్షికన పాత క్యాలెండర్ ల నుండి ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతిరావు సేకరించిన దాదాపు 350 పైగా చిత్రాలను ప్రదర్శించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం ప్రారంభోత్సవానికి చందుర్తి మండల విద్యాధికారి వినయ కుమార్, మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్ హాజరై ప్రారంభించారు. అతిథులు మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శన అద్భుతంగా ఉందని ,ఎలాంటి ఖర్చు లేకుండా పాత క్యాలెండర్స్ నుండి సేకరించిన ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉన్న ప్రదేశాల నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న ప్రదేశాల వరకు చిత్రాలు బాగున్నాయని,విద్యార్థులు సేకరణ హాబి ఏర్పాటు చేసుకుంటే విజ్ఞానం పెరుగుతుందని,ఇలాంటి ప్రదర్శనలు అన్ని పాఠశాలల్లో కూడా జరగవలసిన అవసరం ఉందని మండల విద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్ మాట్లాడుతూ నొ కాస్ట్ విధానములు అక్కరకు రావని పక్కకు పడవేసిన, నిత్యం అందరి ఇండ్లలో ఉన్న పాత క్యాలెండర్ లో వచ్చిన అద్భుత చిత్రాను సేకరించి ప్రదర్శించడం,చిన్నారులు ఆశక్తిగా చూడడం, చదవడం, వాటి గురించి అడగడం బాగుందని,దీనివల్ల విద్యార్థులు వివిధ ప్రదేశాల గురించి తెలుసుకుంటూ, సంస్కృతి సాంప్రదాయాలు, చారిత్రక ప్రదేశాన్ని చూడాలని దాని గురించి తెలుసు కోవాలనే ఆశక్తి కలుగు తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రములోని చూడదగిన ప్రదేశాలు జలపాతాలు, కోటలు, దేవాలయాలు, కట్టడాలు, ప్రాజెక్టులు, చరిత్ర గాంచిన కోటిలింగాల, బొమ్మలమ్మ గుట్ట, ధూళికట్ట, ఎలగందుల ఖిల, గోల్కొండ కోట,సాలర్ జంగ్ మ్యూజియం, భువనగిరి కోట, దేవరకొండ కోట, వరంగల్ ఖిలా, వేములవాడ దేవాలయం, యాదాద్రి, బాసర, ఏడుపాయల వనదుర్గ, కొండగట్టు, ధర్మపురి, భద్రాచలం, కీసర గుట్ట, నమ్మక్క సారలమ్మ, కాళేశ్వరం, జోగులాంబ,డిచ్ పల్లి రామాలయం, బిర్లా మందిర్, వేయి స్తంభాల గుడి, రామప్ప, మక్కా మసీద్, బిజిగిరి షరీఫ్ దర్గా, మెదక్ చర్చి, ఉస్మానియా యూనివర్సిటీ, ఫలక్ నామ ప్యాలెస్, చౌమహల్లా ప్యాలెస్, చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, దుర్గం చెరువు, రామప్ప చెరువు, గండిపేట చెరువు, హుస్సేన్ సాగర్ లో బుద్ధవిగ్రహం, లక్నవరం, చేనేత సిరిసిల్ల, రామగుండం పవర్ స్టేషన్, సింగరేణి బొగ్గుగనులు, కాళేశ్వరం ప్రాజెక్ట్. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు, ఎత్తిపోతల, కిన్నెరసాని, అమరధామం, కుంటాల జలపాతం, బొగత జలపాతం, మిట్టెజలపాతం, వట్టివాగు జలపాతం, ఎల్లమ్మకుంట, పొచ్చెర, పిట్టగూడు, సప్త కుండ్ సవతుల గుండం జలపాతాలు, కెరమెరి ఘాట్ రోడ్, పోచారం అభయారణ్యం, తెలంగాణా సంస్కృతీ సాంప్రదాయంలో భాగమైన బతుకమ్మ పండుగ, బోనాలు, రామగుండం విద్యుత్ కేంద్రం, బొగ్గు గనులు, క్లాక్ టవర్, కమాన్, తెలంగాణ అమరుల స్మారక కేంద్రాలు, అసెంబ్లీ, పిల్లల మర్రి, ట్యాంక్ బండ్, మెట్రోరైల్, ఇలా ఎన్నో ఎన్నెన్నో చారిత్రక ప్రదేశాల (పాత క్యాలెండర్ పై నున్న) చిత్రాలను తిలకించారు. భారతదేశములో ఉన్న తాజ్ మహల్, ఆగ్రా కోట, ఎర్రకోట, కోణార్క్ సూర్య దేవాలయం, స్వామి వివేకానంద రాక్, బృహదీశ్వరాలయం,హౌరా బ్రిడ్జి, థార్ ఎడారి, ముంబాయి, చెన్నై,ఢిల్లీ, కలకత్తా లాంటి నగరాల్లో ఉన్న దర్శనీయ ప్రదేశాలు కుడా ఉన్నాయి. ఈఫిల్ టవర్, గీజు పిరమిడ్,ప్రపంచ ఏడు వింతలతొ పాటు అమెరికా,ఈజిప్ట్, పారిస్, థాయిలాండ్,చైనా, జపాన్,దుబాయ్,ఆస్ట్రేలియా,సింగపూర్ లాంటి దేశాల్లో ఉన్న దర్శనీయ ప్రదేశాలు కుడాఉన్నాయి. ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతి రావు మాట్లాడుతూ నేను సేకరించిన చిత్రాలు ఇలాంటి ప్రత్యేకమైన రోజు సందర్భగా ప్రదర్శించి, విద్యార్థులకు ఆ ప్రదేశాల గురించి తెలుసుకోగలిగే విధంగా చేయడం ఆనందంగా ఉందని,విద్యార్థులు చిన్ననాటి నుండి వివిధ రకాల సేకరణ పట్ల ఆసక్తి పెంచుకోవాలని నదులు, జలపాతాలు,అడవులు, కోటలు,కట్టడాలు దేవాలయాలు లాంటి అంశాలను విద్యార్థులకు బోధించేటప్పుడు ఈ చిత్రాలను టి.ఎల్. ఎం. గా ఉపయోగించవచ్చని, పెద్ద సైజులో,రంగుల్లో ఉన్న చిత్రాలను చూడడం వల్ల ఎక్కువ రోజులు గుర్తుంచు కుంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతిరావు,ఉపాధ్యాయులు బండ శంకర్, సునీత, సంతోష మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

♦పారా లీగల్ వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్




**మొగుళ్ల పెల్లి, నేటిధాత్రి:** జయశంకర్ జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని ఇస్సీ పేటగ్రామ బస్టాండ్ ఆవరణంలో ఈనెల 28 వ తేదీ న జరగబోయే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసు కోవాలని గ్రామ ప్రజలకు అవగాహన చెప్పడం జరిగింది. రాజీ పడదగిన కేసులు సివిల్ మరియు క్రిమినల్ కేసులు యాక్సిడెంట్ కేసుల్లో లోక్ అదాల ద్వారా కాలయాపన కాకుండా న్యాయం అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని వాడుకొని కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు 28 వ తేదీన నిర్వహించే మెగా లోక్ అదాలత్ విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు

# ఎస్ హెచ్ ఓ దేవయ్యకు అభినందనలు

▶▶టీబీఎస్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు




**బెల్లంపల్లి (మంచిర్యాల) నేటిదాత్రి:**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు రాష్ట్రస్థాయి గుర్తింపు దక్కింది. పోలీస్ శాఖ నిర్వహించిన సర్వేలో బెస్ట్ సిటిజన్ సర్వీసెస్ విభాగంలో రాష్ట్రంలో మూడు ర్యాంక్ దక్కించు కుంది. పౌరులకు సత్వర సేవ లు పరిష్కారానికి మేలైన చర్యలు తీసుకుంటున్న ఉత్తమ పోలీస్ స్టేషన్ల ఎంపిక ప్రక్రియను ఇటీవల పోలీస్ శాఖ చేపట్టింది. ఇందుకోసం ఆన్లైన్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకు న్నారు. ప్రజలు ఇచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా బెస్ట్ సిటిజన్ సర్వీసెస్ విభాగంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి వన్ టౌన్ కు మూడో ర్యాంక్ సాధించింది.ఇందుకు గాను రామకృష్ణాపూర్ పట్నాలకు చెందిన న్యాయవాది, తెలంగాణ బలహీన వర్గాల సంక్షే మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతె శుక్రవారం టౌన్ ఎస్ హెచ్ ఓ దేవయ్యను ఆయన కార్యాలయం లో కలిశారు.రాష్ట్రస్థాయి గుర్తింపు వచ్చేలా పౌరులకు సత్వల సేవలు అందించి,బాధితుల సమస్యల పరిష్కారాలకు మేలైన చర్యలు తీసుకున్న ఎస్ హెచ్ ఓ దేవయ్య కు రాజలింగు అభినందనలు తెలియజేసి అనంతరం ఆయనను సన్మానించారు

# పద్మశాలి సమాజానికి కాంగ్రెస్ సేవ చేస్తుంది

▶▶పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్




**సిరిసిల్ల (నేటిధాత్రి):**
పద్మశాలి సమాజానికి కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి సేవ చేస్తుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ అన్నారు. సిరిసిల్లలోని శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ సర్కస్ వాళ్ళు వచ్చినట్లు అప్పుడప్పుడు వచ్చి అనవసర మాటలు మాట్లాడుతూ వెళ్తున్నాడని ఇక అలాగే చేస్తే కేటీఆర్ ను సిరిసిల్లలో తిరగనివ్వమని ఆయన అన్నారు. అటెండర్ నుంచి ఐఏఎస్ అధికారి వరకు గత ప్రభుత్వంలో నిర్బంధంలో ఉండేవారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో స్వేచ్ఛగా పని చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కేటీఆర్ దిక్కుమాలిన ప్రభుత్వం అని మాట్లాడం సరైంది కాదని రేవంత్ రెడ్డి ముందుచూపుతో ప్రణాళికలు తయారు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బతుకమ్మ చీరలతో పదిమంది సేట్లను బతికించిన ఘనత కేటీఆర్ దేనని అన్నారు. కొంతమంది కమిషన్ల కోసం బతుకమ్మ చీరలను సిరిసిల్లకు తీసుకువచ్చారని పేర్కొన్నారు. సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పై అనవసరంగా మాట్లాడితే ఊరుకునేది లేదని, ఆ అర్హత కూడా కేటీఆర్ కు లేదని అన్నారు. సిరిసిల్లకు కొద్ది మాసాల్లోనే నూలు డిపో మంజూరు కానుంది అని, గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతన్నలను ఆదుకున్నాడని, మధ్యలో వచ్చిన టిఆర్ఎస్ పార్టీ పదేళ్లు పాలించి వస్త్ర పరిశ్రమను నాశనం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, వస్త్ర పరిశ్రమను బాగు చేయడానికి ప్రణాళికలు తయారు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య శివప్రసాద్, భీమవరం శ్రీనివాస్ , యేల్లే లక్ష్మీనారాయణ, మ్యాన ప్రసాద్, చెన్నమనేని కమలాకర్ రావు, కుడిక్యాల రవి కుమార్, దుబాల వెంకటేశం, స్వర్గం రాజు, గుండ్లపల్లి గౌతమ్, బొద్దుల శ్రీనివాస్ ,మార్గం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా ఇసుక రవాణా

నాలుగు ఇసుక లారీల పట్టివేత



**జమ్మికుంట, నేటిధాత్రి:**
జమ్మికుంట మండలంలోని మానేరు వాగు పరివాహక ప్రాంతం నుండి ప్రతినిత్యం వందలాది ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుక యదేచ్ఛగా కొనసాగుతుంది. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకొనేందుకు అధికారులు ఎన్ని చర్యలు చేపడుతున్నప్పటికీ అక్రమ ఇసుక రవాణా మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలు అనేలా కొనసాగుతుంది. సాయంత్రం వేళలో మానేరు వాగు నుండి డాక్టర్ల ద్వారా పరిసర గ్రామాలలో ఇసుక డంపులను ఏర్పాటు చేసుకుంటున్నారు. రాత్రివేళలో లారీల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. ఇదే క్రమంలో గురువారం సాయంత్రం నాలుగు లారీల ద్వారా అక్రమ ఇసుకను తరలిస్తుండగా సమాచారం అందుకున్న సిఐ రవి తన బృందంతో లారీలను శంభునిపల్లి గ్రామం వద్ద పట్టుకున్నారు. ఇసుక రవాణా చేస్తున్న వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో లారీలను పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ రవి పేర్కొన్నారు.

# ఈ నెల 29 జరిగే సభను విజయవంతం చేయాలి

▶▶ఏవైయస్ రాష్ట్ర, జిల్లా నాయకులు మల్లయ్య యుగేందర్




**భూపాలపల్లి, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 48వ వార్షికోత్సవ సభను గ్రామ స్థాయి నుంచి అంబేద్కర్ యువ జన సంఘం అధ్యక్ష, కార్యదర్శులతో పాటు నాయకులు, దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో ఈనెల 29 ఆదివారం రోజున ఉదయం 10 గుంటల కు. జరుగు సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగేందర్ లు కోరారు . శుక్రవారం రోజున జయశంకర్ జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య అధ్యక్షతన కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులపై మహిళలపై రోజు రోజుకు పెరిగి పోతున్న సంఘటనలు పునరావృతం కాకుండా గ్రామ స్థాయి నుంచి అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయాలనే ఆలోచన ఎంతో అవసరం ఉందని అన్నారు. అలాగే గ్రామ మండల జిల్లా కమిటీలు పునః నిర్మాణం చేయాలని చెప్పారు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సభలో అనేక విషయాల గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు . ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గ్రామ మండల జిల్లా కమిటీల తో పాటు సంఘం నాయకులు దళిత బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని ఈనెల 29 ఆదివారం రోజున హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ లో జరుగుతున్న సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య మండల నాయకులు మాడుగుల వీరయ్య మచ్చ ప్రభాకర్ పారనంది రాములు రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ



**కరీంనగర్, నేటిధాత్రి:**
ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు బడుగు బలహీన వర్గాల చేనేత ముద్దుబిడ్డ తెలంగాణ తొలి ఉద్యమ ధృవతార మాజీ మంత్రివర్యులు తెలంగాణ జాతిపిత శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి భారత రత్న ప్రకటించే విధంగా ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అనే పేరు సమస్త ఉద్యమాలకు చిరునామా అని. నిజాం వ్యతిరేక ఉద్యమం, వందేమాతరం ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, సహకార ఉద్యమం, ఇలా తెలంగాణ గడ్డపై చెలరేగిన ఉద్యమ రూపాలన్నింటికీ అండగా, జెండాగా నిలిచిన గొప్ప రాజనీతిజ్ఞుడని పదహారు ఏళ్ల చిరుప్రాయంలో మొదలుపెట్టిన ఉద్యమ జీవితాన్ని తోంబైఏడు ఏళ్ల పండు వయసులో ముగించి అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. జిల్లా పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక కమలాకర్ మాట్లాడుతూ జీవితమంతా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే కృషి కృషి చేశారని, తుదిశ్వాస విడిచేవరకూ తెలంగాణ సాధనే లక్ష్యంగా పోరాడి, జీవిత మలిసంధ్యలో వయోభారాన్ని లెక్క చేయకుండా ఎక్కడ తెలంగాణ టెంట్ మొలిస్తే అక్కడ ప్రత్యక్షమవుతూ యువతకు స్ఫూర్తినిచ్చారని , తన ఇంటిని ఉద్యమానికి దార పోసిన చరిత్ర అతనిదని, చారిత్రక నైజాం వ్యతిరేక పోరాటం నుంచి ఇటీవలి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం దాకా రాష్ట్ర రాజకీయాల్లో బాపూజీ తనదైన ముద్ర వేశారని, బాపూజీ జీవితాన్ని నేటితరం నాయకులకు ఆదర్శం అని అన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శైలజ, హరిప్రియ, పద్మశాలి సంఘ నాయకులు మచ్చ లచ్చయ్య, కొలిపాక లక్ష్మణ్, రాములు, అలువాల శంకర్, రుద్ర నాగరాజు, అలువాల గంగాధర్, జగదీష్, కొలిపాక ప్రవీణ్, కార్తీక్, ప్రవీణ్, శ్రీనివాస్, హరిప్రసాద్, పాఠశాల అధ్యపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన గీత కార్మికున్ని పరామర్శ



**నర్సంపేట, నేటిధాత్రి:**
దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కక్కెర్ల రాజు అనే గీత కార్మికుడు తాటిచెట్టుపై నుంచి పడి కాలు విరిగింది. విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆయన స్వగృహంలో శుక్రవారం వారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గాయపడిన రాజు గౌడ్ వివరాలను బీసీ కార్పొరేషన్, ఆబకారి శాఖకు పంపించడం జరుగుతుందన్నారు. గాయపడిన రాజు గౌడ్ కు ప్రభుత్వం హాస్పిటల్ ఖర్చులు,ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పోగాకు కృష్ణమూర్తి గౌడ్,మోకుదెబ్బ మండల ఉపాధ్యక్షులు కక్కెర్ల సాంబయ్య గౌడ్, యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఎరుకొండ కరుణాకర్ గౌడ్,మాజీ అ ధ్యక్షులు పొగాకు వెంకటేశర్లు గౌడ్, చిట్టి సంఘం బొమ్మగాని సదానందం గౌడ్, ముత్యాల శ్రీనివాస్ గౌడ్,పొగాకు మొగిలి గౌడ్, పొగాకు సమ్మాలు గౌడ్, పొగాకు సదయ్య గౌడ్, నర్సంపేట మండలం మోకుదెబ్బ కార్యదర్శి దుపటి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

♦కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
♦కలెక్టరేట్లో ఘనంగా జయంతి వేడుకలు



**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. ఆచార్య కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఐ.డి. ఓ.సి. లో నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ మరియు అధికారులు పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.
అనంతరం కలెక్టర్ మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇక్కడ బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాజ మనోహర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




**జమ్మికుంట: నేటిధాత్రి:**
ఇల్లందకుంట మండల కేంద్రంలో వంగ రామకృష్ణ ఆద్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ కొండ లక్ష్మన్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగ రామకృష్ణ మాట్లాడుతు కొండ లక్ష్మన్ బాపూజీ స్వాతంత్రోద్యమంలో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో బ్రిటిష్ కు వ్యతిరేకంగా అబిడ్స్ పోస్ట్ ఆఫీస్ కోటిలో ఉన్న బ్రిటిష్ రెసిడెన్సీ పై జాతీయ జెండా ఎగుర వేసి సంచలనం సృష్టించారు .నిరంకుశ నిజాం వ్యతిరేకంగా నిజాంపై బాంబు దాడికుట్రచేశారు.తొలి,మలితరం తెలంగాణ ఉద్యమలలో , చురుకుగా పాల్గొన్నా నిఖార్సయిన తెలంగాణ వాది. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయనాయకుడు . జలదృశ్యం తన ఇంటిని కేసీఆర్ ఇచ్చి తుదిదశ ఉద్యమాన్ని నడిపించారు. 96 యేళ్ళ వయస్సులో ఎముకలు కోరికే చలిలో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేసిఉద్యమకారులకు స్ఫూర్తి నింపారు. రాష్ట్ర చేనేత రంగాన్ని అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిసిసి జనరల్ సెక్రటరీ గుడెపూ సారంగపాణి,బిసి మండల అధ్యక్షుడు ఆరెల్లి రమేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు కనుమల్ల రామకృష్ణ ,బినవేని మహిపాల్ యాదవ్, దంసాని తిరుపతి,మహేష్,రమేష్, ఐలయ్య, సారంగం, వీరరెడ్డి జెలెందర్ రెడ్డి,ఎల్లయ్య,రఫీ సార్,మదన్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు మారపల్లి వంశిభోగంశ్యామ్,రాజు,అభి,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం



**నిజాంపేట నేటిధాత్రి:**
మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో గేరు గంటి కుమార్ అనారోగ్యంతో గత కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ మోహన్ నాయక్ శుక్రవారం రోజున వారి కుటుంబానికి 5000 రూపాయలు మరియు 25 కిలోల బియ్యం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటారని తెలియజేశారు కార్యక్రమంలో రాజు ,బాబు ,రాము, మంగ్య, మహారాజ్, తిరుమల్, బాబు, అశోక్ ,గెరిగింటి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

- మన మహబూబ్ నగర్ పర్యాటక రంగానికి మంచిరోజులు
- మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
మన మహబూబ్ నగర్ పర్యాటక రంగానికి మంచి రోజులు వచ్చాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగిన శక్తిని వెలికి తీయాలని, ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ట్యాలెంట్ దాగి ఉంటుందని వారిని ప్రోత్సహించాలని అన్నారు. సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైనామని, తెలంగాణ రాష్ట్రం సిద్దించినప్పటికి, అప్పటి పాలకులు నిర్లక్ష్యం వలన మహబూబ్ నగర్ పర్యాటక ప్రదేశాలు, దర్శనీయ స్థలాలు ప్రపంచానికి పరిచయం చేయలేక పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మనకు గొప్ప అవకాశం లభించిందని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా మహబూబ్ నగర్ పర్యాటక రంగానికి తోడ్పాటు అందిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రతి 15 రోజులకు ఒకసారి తప్పకుండా మహబూబ్ నగర్ జిల్లా లో ఉన్న పలు పర్యాటక ప్రదేశాలు దర్శించాలని, జిల్లాలో ఎన్నో గొప్ప చారిత్రాత్మక ప్రదేశాలు ఉన్నాయని వాటిని మన జిల్లా ప్రజలు దర్శించి ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రాం లాంటి సోషల్ మీడియా లో పోస్ట్ లు చేస్తే , వాటిని చూసి రాష్ట్రం లోన, దేశంలోనే కాదు ప్రపంచంలోని పర్యాటకులు మన జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక పర్యాటక ప్రదేశాలను వారాంతపు సెలవుల్లో వారు సందర్శించేందుకు మనమంతా వాహకాలుగా తయారు కావాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి స్ఫూర్తి తో ఒక నిర్ణయం తీసుకున్నానని రానున్న ఐదేళ్లలో మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ప్రతి సంవత్సరం 4 నుంచి 5 వేల మంది డిగ్రీ, ఇంటర్ మరియు పదవ తరగతి పాస్ లేదా ఫేయిల్ అయిన యువతీయువకులకు సెట్విన్ , పియంకెఇవై, టాస్క్, మరియు పట్టణ పెద్దల సహకారం తో స్కిల్ బేస్డ్ శిక్షణ ఇప్పించి, వారికి ఆత్మస్థైర్యం నింపి వారికి ఏదైనా ఒక స్కిల్స్ లో నిష్ణాతులను చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన చెప్పారు. అంతకు ముందు పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్,/ కలెక్టర్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని పెద్ద చెరువు, మినీ ట్యాంక్ బండ్, భగీరథ కాలనీ, శివశక్తి నగర్ కాలనీలలో అధికారులతో పర్యటించారు, అనంతరం వ్యాస రచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు, లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, సియంఓ బాలుయాదవ్,పర్యాటక శాఖ అధికారి వెంకటేశ్వర్లు వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రిలో సహకరిస్తున్న డిప్యూటీ డిఎం హెచ్ఓను సస్పెండ్ చేయాలి

- ప్రైవేట్ ఆస్పత్రుల తనిఖీలా పేరుతో వసూళ్ల దందాకు డిప్యూటీ డిఎం హెచ్ఓ.
- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రులు పైసలు ఇస్తే చర్యలు ఉండవా...?
- ఇది డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ పరిస్థితి.
- జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి వినతి పత్రం.
- సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్.



**నర్సంపేట, నేటిధాత్రి:**
వైద్యం పేరుతో నర్సంపేట పట్టణంలో కొన్ని ప్రవేట్ హాస్పటల్లో చేస్తున్న దోపిడిని అరికట్టాలని,ఆసుపత్రుల దోపిడీకి సహకరిస్తున్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ ను సస్పెండ్ చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ పై వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పటల్స్ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కనీస నిబంధనలను పాటించకుండం, ధనార్జిని ధ్యేయంగా పనిచేస్తున్నాయని వైద్యం కోసం హాస్పిటల్ కి వచ్చిన పెషేంట్లను నిలువు దోపిడీ చేస్తున్నారని, ఇష్టానుసారంగా పరీక్షలు, స్కానింగ్, అడ్మిట్ పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఫీజుల వివరాలు నోటీస్ బోర్డులో పెట్టాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ అవి పాటించడం లేదని, కొన్ని హాస్పిటల్స్ లో నోటీసు బోర్డులో డిస్ప్లే చేసినప్పటికీ ఫీజుల కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారని తెలిపారు. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు పిఆర్వోలను పెట్టుకుని ఆర్ఎంపీల దగ్గరికి వెళ్లి మా హస్పటల్స్ కు మీ దగ్గరికి వచ్చే పేషంట్లను పంపిస్తే మీకు కమిషన్ అందిస్తామని చెప్పి ఆర్ఎంపీల ద్వారా వచ్చిన పేషెంట్ల దగ్గర నిలువు దోపిడీ చేస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ మేనేజర్ల పేర్లతో నిర్వహణ చేస్తున్నారని వాటికి ఎలాంటి గుర్తింపు లేదని హస్పటల్ నిర్వహణకు ఉండవలసిన బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ పార్కింగ్ స్థలాలు లేవని వాహనాలను రోడ్లమీదనే పార్కింగ్ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అవసరం లేకున్నా టెస్టుల పేరుతో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని హాస్పటల్లోనే మెడికల్ షాపు నిర్వహించడం వల్ల డాక్టర్లు రాసిన కంపెనీ మెడిసిన్స్ మా హాస్పిటల్ లోనే తీసుకోవాలని ఒత్తిడి తేస్తు హాస్పటల్ కి ఆపదలో వచ్చే పేషెంట్ల దగ్గర నుండి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఇవన్నీ జరుగుతున్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ తనిఖీల పేరుతో డబ్బులు వసూలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రులకు సహకరిస్తు ప్రైవేటు హాస్పిటల్స్ వారు చేస్తున్న దోపిడీ లో భాగస్వామ్యం అవుతున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఎ ఒక్క ప్రైవేటు హాస్పటల్ లపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు హాస్పటలపై చర్యలు తీసుకోవాలని, వీరికి సహకరిస్తున్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓపై చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ,పట్టణ నాయకులు దాసరి నరేష్,జగన్నాధం,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

- నేడు ప్రజా భవన్ లో ప్రవాసి దివాస్ ప్రారంభం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**సిరిసిల్ల, (నేటి ధాత్రి):**
గల్ఫ్ కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారం హైదరాబాద్ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ప్రవాసి ప్రజావాణి గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కౌంటర్ ప్రారంభం చేసిన నేపథ్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.. వారు మాట్లాడుతూ గల్ఫ్ కార్మిక శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ కార్మికులక కోసం వారి సంక్షేమం కోసం సెప్టెంబర్ 17 న జీవోను తీసుకువచ్చారు... నేడు హైదరాబాద్ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో ప్రవాసి ప్రజావాణి గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కౌంటర్ ను బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చే ప్రారంభం చేసుకోవడం శుభ పరిణామం.. గల్ఫ్ లో ఏ కారణం చేత మరణించిన వారి కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వడం జరుగుతుంది.. గల్ఫ్ కార్మికులకు ఏవైనా ఇబ్బంది ఎదురైతే వారి సమస్యల పరిష్కారం కోసం ఒక సలహా మండలి ఏర్పాటు చేయడం జరిగింది.. గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.. గతంలో ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర రెడ్డి హయాంలో గల్ఫ్లో మృతి చెందిన కార్మికులకు లక్ష ఎక్స్గ్రేషియా ఇస్తే మళ్లీ రేవంత్ రెడ్డి హయాంలో ఇవ్వడం జరుగుతుంది.. గతంలో కెసిఆర్, కెటిఆర్ గల్ఫ్ కార్మికులను వాడుకొని బొంబాయి భీమండి గల్ఫ్ బతుకులేనా మేం వస్తే గల్ఫ్ కార్మికుల సంక్షేమం 500 కోట్లు కేటాయిస్తామని, మరణిస్తే 5 లక్షలు పరిహారం ఇస్తామని చెప్పి మోసం చేశారు.. గత తొమ్మిది సంవత్సరాలలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ వాళ్ళు లెక్కల ప్రకారం సుమారు 2000 పైగా పార్థివదేహాలు వస్తే గత పాలకులు ఒక్క కుటుంబానికి అనా పైసా కూడా ఇవ్వలేదు..
మేము ఇచ్చిన మాట ప్రకారం 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇస్తున్నాం..ఇప్పటికే వేములవాడ నియోజకవర్గానికి చెందిన గల్ఫ్ లో మృతి చెందిన రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ నుండి వారికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వడం జరిగింది.. కెసిఆర్ గతంలో రాజన్న ఆలయానికి ఏట 100 కోట్లు ఇస్తానని, ముంపు గ్రామాల ప్రజలకు డబల్ బెడ్రూమ్ ఇస్తారని మోసం చేశారు.. నిన్నటి రోజున కేటీఆర్ మాట్లాడుతూ ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా మనమడిగా వచ్చానని మాట్లాడడం విడ్డూరంగా ఉంది.. ఇదే ముంపు గ్రామం కొదురుపాక లో చిన్నప్పుడు ఆడుకున్న నువ్వే అధికారంలో ఉన్నప్పుడు గ్రామస్తులు పడుతున్న బాధలను మీ తండ్రి ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదన్నారు.. గల్ఫ్ కార్మికుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను..ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వం ముందుంటుందన్నారు..

# రహదారికి తాత్కాలిక మరుమత్తులు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**ˇరకగూడెం,, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.. నేటిధాత్రి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం, కరకగూడెం గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీ పరిధిలో వైకుంఠ ధామం, డంపింగ్ యార్డ్ దగ్గర రహదారి అధిక వర్షాల వలన గుంతలు పడి పొలాల వద్దకు వెల్లె రైతులు రాకపోకలకు ఇబ్బంది పడ్తున్న విషయం తెలుసుకొని రైతుబిడ్డగా వెంటనే స్పందించి జెసిబి తో రైతులకు ఇబ్బంది కలగకుండా దగ్గరుండి రహదారి మరమ్మతులు చేయించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**ఈ కార్యక్రమంలో**

మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు , కరకగూడెం మాజీ ఉప సర్పంచ్ రావుల రవి , యువజన నాయకులు గొగ్గలి బాలకృష్ణ , రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ వివేకానంద యూత్ దుర్గామాత అసోసియేషన్ అధ్యక్షునిగా బైరి రాంబాబు ఎన్నిక



**భీమదేవరపల్లి, నేటిదాత్రి:**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని శ్రీ వివేకనంద యూత్ దుర్గామాత అసోసియేషన్స్ ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దుర్గాదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా బైరి రాంబాబు, కార్యవర్గ సభ్యులు గణబోయిన విజయ్, చకినాల రవీందర్, పెట్టం యుగేందర్, , జక్కుల నాగరాజు, పోతుగంటి రాకేష్, దూలం జగన్,పిల్లల శ్రీధర్, గుడికందుల శ్రీకాంత్, వుడుత శ్రీనాథ్, బసవరాజు రమేష్,ఎన్నికైనట్లు తెలిపారు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాబు జయంతి



**హన్వాడ, నేటిధాత్రి:**
మహబూబ్నగర్ జిల్లా హన్వాడ మండలం బుద్ధారం గ్రామంలో బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ప్రజాస్వామిక వాది మానవతావాది ఆచార్య లికొండా లక్ష్మణ్ బాపూజీ జన్మదిన వేడుకలో భాగంగా ఐ. సి. ఐ. సి. ఐ ఫౌండేషన్ ప్రతినిధి రవి కుమార్ మాట్లాడు తు ఈ రోజు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 109వ జయంతి సందర్భంగా , హన్వాడ మండలం బుద్దారం గ్రామంలో పట్టణం లోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజమైన త్యాగానికి ఆయన నిలువెత్తు నిదర్శనం అని,1952 లో జరిగిన ముల్కి ఉద్యమం లో ఆయన కీలకపాత్రను పోషించారని అన్నారు. 1969 లో మంత్రి పదవిని త్యాగం చేశారని, అనంతరం తెలంగాణ సిద్ధించే వరకు ఎలాంటి అధికారిక పదవులు తీసుకోనని ఆయన నిర్ణయించుకున్నారని , 99 సంవత్సరాల వయస్సులో సైతం తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిన ఘనత వారిదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి త్యాగాలు మరువ లేనివని కొనియాడారు ఈ కార్యక్రమంలో బుద్దారం మాజీ సర్పంచ్ మొద్దు చెన్నయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం





**సిరిసిల్ల(నేటి ధాత్రి):**
సిరిసిల్ల పట్టణంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు....
అనంతరం వారు మాట్లా డుతూ కార్మిక, ధార్మిక క్షేత్రమైన సిరిసిల్లలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. రాబోవుతరానికి ఇబ్బందులు కలిగినప్పుడు ప్రశ్నించే గొంతులులుగా మారాలనీ అన్నారు. యువత ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆలోచనలు ముందుకు తీసుకపోతు వారి ఆశయ సాధనకు పాటుపడాలని అన్నారు.
మూడేండ్ల వయస్సులోనే తల్లిని కొలిపోయి ఉన్నత విద్యను పూర్తి చేశాడు. చదువుతున్న వయస్సులో నుండే ఉద్యమాల్లో పాల్గొన్నాడనీ అన్నారు. తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారనీ తెలిపారు. నాలుగు ఉద్యమాల్లో పాల్గొన్న మహానేత కొండా లక్ష్మణ్ బాపూజీ. ప్రజా ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి అని అన్నారు. సహకార సంఘాల గురించి ఆలోచించిన వ్యక్తి. చేనేత వస్త్రాలను ప్రచారం చేసిన వ్యక్తి అని అన్నారు. ఎమ్మెల్యేగా,మంత్రిగా పనిచేసి, మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలిన గొప్ప త్యాగశీలీ అని కొనియాడారు.
రాజకీయ అణిచివేత, బడుగు బలహీనవర్గాలకు ఎదుగుదలకు దోహద పడిన వ్యక్తి. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆయన స్ఫూర్తితో నడుస్తుందనీ అన్నారు.
రాహుల్ గాంధీ తన పాదయాత్ర సమయంలో దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని తెలిపారు. ఎవ్వరీ ఇస్సా ఎంత అని కులగణన జరగబోతోంది. మొన్న అసెంబ్లీ సమావేశాలలో కుల గణన బిల్లు ప్రవేశ పెట్టామని అన్నారు.. ఆయన ఆచారాలను, ఆలోచనలు పాటిస్తూ ముందుకు వెళ్తామని అన్నారు.
ఉత్సవ కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా వేడుకలు జరుపుకోవాలనీ అన్నారు. మార్కండేయ దేవాలయ పునః నిర్మాణంలో నా వంతు సహకారం ఉంటుందనీ తెలిపారు. నేతన్నల వెంట ప్రజా ప్రభుత్వం ఉంటుందనీ అన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళాకారులు ప్రచారం చేయాలి

- శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి నేటిధాత్రి:**
ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆలోచనలు క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలిసేలా విస్తృతంగా కళా ప్రదర్శనలు చేపట్టాలని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఉన్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పై కళాప్రదర్శనలు నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయుటకు కళాకారులు ఆటా, పాటల ద్వారా తెలియచేయలని అన్నారు. కీలకమైనదని ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు కళాకారుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా గ్రామాలలో పర్యటిస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కళాకారులకు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మీ కళారూపాలు ప్రజల్లో చైతన్యం నింపాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నదని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రచనలు, నాటికలు, పాటలు ద్వారా ప్రజలకు తెలిసేలా కళా ప్రదర్శనలు చేయాలని ఆదేశించారు. మేరవేర్చినందుకు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్, విజయలక్ష్మి, జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీనివాస్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి మార్కెట్లో ఆలస్యంగా కొనుగోలు



**జమ్మికుంట, నేటిధాత్రి:** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లోకి వచ్చిన పత్తిని కొనుగోలు చేయడానికి వ్యాపారులు ముందుకు రాకపోవడంతో పాటు తేమసాకు పేరిట కొనుగోలును ఆలస్యం చేయడంతో రైతులు అసహనం వ్యక్తం చేశారు. దాదాపు గంటపాటు కొనుగోలులో జాప్యం జరగడంతో రైతులు మార్కెట్లోనే నిరీక్షణ చేశారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు పాత పత్తి క్వింటాలుకు 74 50 రూపాయల చొప్పున కొనుగోలు చేయగా కొత్తపత్తికి క్వింటాలుకు7025 చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు. పట్టణంలో ఉన్న ఇద్దరు ముగ్గురు వ్యాపారులు మాత్రమే కొనుగోలు చేయడానికి వ్యవసాయ మార్కెట్ కు వచ్చారు. దీనికి తోడు పత్తిలో ఫేమస్ శాతం ఎక్కువగా ఉందని చెప్పడంతో కొనుగోలు ఆలస్యంగా జరిగాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు కొత్త పత్తి వస్తుంది. రైతులు తేమ లేకుండా పత్తిని తీసుకొని వచ్చి నాణ్యమైన ధరలను పొందాలని వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ రాజా తెలిపారు.





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

# జమిలి సాధ్యమే!నా!?

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

## -బీజేపీ కల నెరవేరేనా! -బీజేపీ రాజకీయ వ్యూహం ఫలించేనా!

## ఇతర రాజకీయ పార్టీలు కనుమరుగు జరుగునా!

## కేంద్రం ఆధిపత్యం కోసం ఆరాటమా? రాష్ట్రాల హక్కులను కాలరాయడమా?

## సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కాదా! పదేళ్లుగా ఎందుకు చేయలేదు!

## బలహీనపడుతున్న దశలో బీజేపి ఎందుకు ముందుకు తీసుకొస్తున్నట్లు!

హైదరాబాద్, నేటిధాత్రి :

దేశంలో జరుగుతున్న అతి ప్రదానమైన అంశాలలో జమిలి ఎన్నికలు, తిరుపతి లడ్డూ. ఈ రెండు విషయాలు దేశ రాజకీయ వ్యవస్థను, సమాజాన్ని ఆలోచింపజేస్తున్నాయి. తిరుపతి లడ్డూ అన్నది ఏపి రాష్ట్రానికి పరిమితన చర్చగా మారినా, జమిలి ఎన్నికలు మాత్రం దేశ వ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశమైంది. గత పది సంవత్సరాలుగా చెబుతూ వస్తున్న బిజేపి, కేంద్ర ప్రభుత్వం ఎలాగైన జమిలీ ఎన్నికలు నిర్వహించాలని గట్టి పట్టుదలగా వుందనే తెలుస్తోంది. గత పది సంవత్సరాలుగా దేశంలో చర్చకు తెరతీసి ఇంత కాలం బిజేపి ఎందుకు ఆగిందన్నదానిపై ఎవరి వద్ద సమాదానం లేదు. కాని ఇప్పుడు మాత్రం జమిలీ ఎన్నికలు తెరమీదకు తెచ్చి కేంద్ర ప్రభుత్వం తేనెతుట్టెను కదిపిందనే చెప్పాలి. గతంలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాద్ కోవింద్ నేతృత్వంలో ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీ నివేదిక కూడా చాల రోజు క్రితమే ఇచ్చారు. కాని గత ఎన్నికల ముందు జమిలీ ప్రస్తావన బిజేపి తేలేదు. వచ్చే ఎన్నికలకు జమిలీ ఎన్నికలు నిర్వహిస్తామని ఎక్కడా చెప్పలేదు. కాని మూడోసారి కేంద్రంలో బిజేపి ప్రభుత్వం కొలువు తీరిన వందరోజులకు ముందుకు ఈ ప్రకటన చేశారు. వెంటనే కేంద్ర క్యాబినేట్ ఆమోదం కూడా తెలిపారు. కాని జమిలీ ముందున్న సవాళ్లు ఏమిటన్నది మాత్రం ఎవరూ చెప్పడం లేదు. బిజేపి అనుకోగానే, కేంద్రం నిర్ణయం చేసినంత మత్రాన జమిలీ ఎన్నికలు జరిగే అవకాశం వుందా? అసలు రాష్ట్రాల అభిప్రాయం అవసరంలేదా? వచ్చేపార్లమెంటు సమావేశాలలో కేంద్రం జమిలీ ఎన్నికల బిల్లు పాస్ చేసుకుంటే సరిపోతుందా? అందుకు మూడొంతుల రెండు మెజార్టీ అవసరం లేదా? సాధారణ మెజార్టీ చాలా? అన్న అంశాలపై కేంద్రం ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. సాంకేతికపరమైన అంశాలను ఇప్పటి వరకు వెల్లడించలేదు. కాని మేధావి వర్గాలలో మాత్రం పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. అయితే కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికల నిర్వహణ అనగానే సరిపోతుందా? సాద్యా సాధ్యాలపై చర్చలు అవసరం లేదా? అన్న ప్రశ్నలు కూడా ఉత్పన్నమౌతున్నాయి. కేంద్రం జమిలీ ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర క్యాబినేట్ తీర్మాణానికి ముందే కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇప్పటికీ జమిలీ మీద అదే అభిప్రాయానికి కట్టుబడి వుంది. ఎందుకంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఇటీవలే అధికారంలోకి వచ్చాయి. అందలో తెలంగాణ, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ వంటివి వున్నాయి. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై కనీసం ఏడాది కూడా పూర్తి కాలేదు. ఇలాంటి సమయంలో జమిలీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేస్తామంటే దేశం ఒప్పుకుంటుందా? ఆయా రాష్ట్రాలు వ్యతిరేకతను తెలియజేయకుండా వుంటాయా? ఇదిలా వుంటే తాజాగా హర్యానా, జమ్ము కాశ్మీర్ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. నవంబర్ నెలలో మహరాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాలలోనూ ఎన్నికలు జరగాల్సి వుంది. నిజంగా జమిలీ ఎన్నికలు త్వరలో తీసుకొస్తమనుకుంటే కేంద్రం ఆయా రాష్ట్రాల ఎన్నికలను ఎందుకు వాయిదా వేయలేదు. దానిపై కూడా కేంద్రం సమాదానం చెప్పాలి. కేంద్రం ఒక వేళ జమిలీ ఎన్నికలు తేవాలనుకున్నా, 2021లో జరగాలిసన జనాభా లెక్కలు కరోనా మూలంగా ఆగిపోయాయి. ఆ లెక్కలను ఆదారం చేసుకొని 2026లో పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి వుంది. దాంతో పార్లమెంటు స్ధానాలు పెంచాల్సివస్తుంది. పైగా రాష్ట్రాలలోనూ అసెంబ్లీ స్ధానాల పెంపు కూడా అనివార్యమౌతుంది. విభజన చట్టంలో పొందుపర్చిన విధంగా 2026లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌లలో కూడా అసెంబ్లీ స్దానాలు పెరుగుతాయి. కాకపోతే నియోజకవర్గాల పునర్విభన వల్ల దక్షిణాదిన పార్లమెంటు సీట్లు తగ్గుతాయని తెలుస్తోంది. దక్షిణాదిలో జనాభా నియంత్రణ బాగా జరిగింది. కాని ఉత్తరాధిన జరగలేదు. దాంతోఉత్తరాదిన జనాభా విపరీతంగా పెరిగింది. అందుకు అనుగుణంగా కూడా పార్లమెంటుస్దానాలు పెరిగే అవకావం వుంది. అవి బిజేపికి అనుకూలంగా మారే అవకాశం వుందని బిజేపి ఆలోచన. మన దేశం రాష్ట్రాల సమాఖ్య అని భారత రాజ్యాంగం 2 అధికరణ స్పష్టంగా చెబుతోంది. కేంద్రం అన్నది ఒక మిధ్య అనేది రాష్ట్రాల అభిప్రాయం. రాష్ట్రాల ప్రభుత్వాల విధివిధానాలు వేరు. కేంద్రం విధివిధానాలు వేరు. వాటిని రెండింటీని కలిసి, సాగేదే సమాఖ్య రాజ్యాంగ వ్యవస్ధ. దేశం విషయంలో ఒకే దేశం..ఒకే ఎన్నిక అన్నది మంచిదే. ఆహ్వానించాల్సిన అంశమే. కాని సమాఖ్య స్ఫూర్తిని అది దెబ్బతీస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమౌతున్నాయి. మన దేశంలో ఏక కేంద్ర పాలన ఒక్కటే లేదు. రాష్ట్రాల పాలనతో పాటు కేంద్ర పాలన సాగాలి. కాని రాష్ట్రాల హక్కులను కాలరాసేలా కేంద్ర పెత్తనాన్ని ఇతర రాజకీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు అంగీకరిస్తాయా? అన్నది ఒక అంశమైతే...బిజేపి కల నెరవేరుతుందా? అన్నది కూడా ఇక్కడ మడిపడి వుంది. సహజంగా జాతీయ రాజకీయాలపై వుండే ఆలోచన, రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో భిన్న అభిప్రాయాలు వుంటాయి. ప్రజలు ఒకే సారి జాతీయ,రాష్ట్రాల ఎన్నికలు ఏక కాలంలో వచ్చినంత మాత్రాన ఒకే పార్టీకి పట్టం కడతారన్నది ఆశించడంలో తప్పు లేదు. కాని బిజేపి అత్యాశపడుతుందన్నది ఇతర పార్టీల వాదన. ఏది ఏమైనా బిజేపి గత పదేళ్లుగా చెబుతున్నట్టు జమిలి ఎన్నికలు తెచ్చేందుకు అవసరమైన తొలి అడుగుపడింది. గతంలోనే మాజీ రాష్ట్రపతి రాంనాద్ కోవింద్ అధ్యక్షతన ఒక కమటి కూడా వేశారు. ఆ కమిటి నివేదిక సమర్పించారు. దాంతోపాటు కేంద్ర క్యాబినేట్ జమిలి ఎన్నికల అంశాన్ని ఆమోదించింది. కాని ఇది చట్టరూపంగా మారాలి. పార్లమెంటు ఆమోదం పొందాలి. మనదేశంలో 28 రాష్ట్రాలున్నాయి. వాటి ఆమోదం అవసరం లేదనుకున్నప్పుడు పార్లమెంటులో మూడొంతుల మెజార్టీతో బిల్లు రావాలి. అది సాధ్యమా? కాదా?అన్నది ఇప్పుడే చెప్పే అంశం కాకపోయినా, జమిలి ఎన్నికలు సాధ్యమా? కాదా? అన్నది మాత్రం పెద్దఎత్తున చర్చనీయాంశమైంది. అసలు జమిలి ఎన్నికల వల్ల బిజేపికి కలిగే లాభమేమిటన్నది కూడా చర్చించుకోవాల్సిన అవసరం వుంది. గతంలో దేశంలో జమిలీ ఎన్నికలు జరగలేదా? జరిగాయి. కాని అవి ఇంత కాలం సాగలేదు. 1952 నుంచి 1967 వరకు దేశంలో జమిలీ ఎన్నికలే జరిగాయి. కాని తర్వాత కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు మొదలైంది. రాజకీయ పార్టీల ప్రాభవం పెరిగింది. ప్రాంతీయ పార్టీల హవా పెరుగుతూ వచ్చింది. 1967 వరకు కాంగ్రెస్‌కు ఎదురులేకుండాపోయింది. బిజేపి అప్పటికి కేంద్రంలో లేదు. జనతా పార్టీగా వున్నప్పటికీ దాని ప్రభావం తర్వాత కాలంలో కనుమరుగైంది. అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే గెలుస్తూ వచ్చింది. ఒకేసారి ఎన్నికలు జరగుతూ వచ్చాయి. ఎప్పుడైతే కాంగ్రెస్ పతనం జాతీయ స్ధాయిలో మొదలైందో అప్పటి నుంచి జమిలి ఎన్నికలకు స్ధానం లేకుండాపోయింది. కేంద్రానికి రాష్ట్రానికి ఒకేసారి ఎన్నికలు జరిగితే ఒకే పార్టీకి దేశ ప్రజలంతా గుండుగత్తగా ఓట్లేస్తారనుకోవడం భ్రమే అవుతుంది. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ స్ధాయిలో కాంగ్రెస్ తర్వాత ఎక్కువ స్ధానాలు గెల్చుకొని కేంద్రంలో ప్రతిపక్ష హదా పొందింది. కేంద్ర పెత్తనంతో విసిగి పోయిన ప్రజలను ప్రాంతీయ పార్టీలను ఆదరించడం మొదలు పెట్టారు. దాంతో దేశ వ్యాప్తంగా జాతీయ పార్టీల హవా క్రమంతా కనుమరుగైంది. కాంగ్రెస్ పార్టీ కూడా అలాగే దెబ్బతిన్నది. రాష్ట్రాల ఆత్మగౌరవం ముందు జాతీయ పార్టీల రాజకీయ వల పనిచేయదని అనేకసార్లు రుజువైంది. అయితే కాంగ్రెస్ ఉనికిని పూర్తిగా ప్రశ్నార్ధం చేయాలన్నా, కాంగ్రెస్ ముక్తు భారత్ చేయాలన్నా జమిలీ ఎన్నికలే శరణ్యమని బిజేపి బలంగా నమ్ముతోంది. అంతే కాకుండా ఈసారి కేంద్రంలో 400 సీట్లు గెలుస్తామని విశ్వసించిన బిజేపి పదేళ్ల తర్వాత సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ఇదిలాగే కొనసాగితే బిజేపికి భవిష్యత్తు ప్రశ్నార్ధకమౌతుందన్న ఆందోళన బిజేపిలో నెలకొన్నది. అందుకే కేంద్రంలో మూడోసారి అదికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నది. ఇది కూడా రేపు జరగబోయే ఎన్నికలపై ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమే తప్ప ఆచరణసాధ్యం కాని అంశమని కాంగ్రెస్ కొట్టిపారేస్తోంది. ఎట్టిపరిస్ధితుల్లో జమిలికి తాము సహకరించమని కూడా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తేల్చి చెప్పారు. ఇక ప్రాంతీయ పార్టీలు జమిలి ఎన్నికలకు ఒప్పుకుంటాయా? రాజకీయ ఉప్పెన తెస్తాయా? అన్నది చూడాల్సి వుంది. ఏ ప్రాంతీయ పార్టీ అయినా తన ఉనికికి ప్రమాదం తెచ్చుకునే నిర్ణయాలు తీసుకోవు. అయితే కేంద్రం జమిలి ఎన్నికలు తేవడం అంటే బిజేపి అత్యాశకు నిదర్శనమని అనేవారు కూడా వున్నారు. పైగా కోరికోరి కొరివితో తలగోక్కోవడం అంటే కూడ ఇదే అని రాజకీయ పార్టీలు అంటున్నాయి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999